RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 29 జనవరి 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:201

## వికసిత్ భారత్‌లో రైతులు, మహిళలు, యువత కీలకపాత్ర రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ



న్యూఢిల్లీ జనవరి 28 : వికసిత్ భారత్‌లో రైతులు, మహిళలు, యువత కీలకపాత్ర పోషించారని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ తెలిపారు. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని, తయారీ రంగంలో మంచి ప్రగతి నమోదవుతోందని ప్రశంసించారు. బుధవారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ప్రసంగించారు. స్మార్ట్ ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, సామాజిక న్యాయసాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, నగదు బదిలీ ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకే నేరుగా డబ్బు జమ చేస్తున్నామని, ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామని, సికిల్ సెల్ వంటి వ్యాధులపై పోరాటం కొనసాగిస్తున్నామని, కరోనా తరువాత బీమాపై ప్రజల్లో అవగాహన పెరిగిందని ద్రౌపది ముర్మూ తెలియజేశారు. పేదల కోసం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించామని, వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించామని, జలజీవన్ మిషన్ ద్వారా కోట్ల మందికి తాగునీరు అందిస్తున్నామని, భారత దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చామని, ఆపరేషన్ సిందూర్ మన సైన్యం సత్తా చాటిందన్నారు. భారత్‌పై దాడి చేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం మొత్తం చూసిందన్నారు. వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమన్నారు. రక్షణ రంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగిందన్నారు. ఆపరేషన్ సిందూర్ తరువాత భారత డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగిందని, నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించిందని, మైక్రో చిప్‌ల తయారీలో స్వయం సమృద్ధి సాధించాలన్నారు. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15 లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగామని, ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు ఇచ్చామని, పిఎం విశ్వకర్మ యోజన ద్వారా 20 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని, స్టార్టప్ ఎకో సిస్టమ్‌లో భారత్ మూడో స్థానంలో నిలిచిందని, కొత్తగా 25 లక్షల సంస్థలు స్టార్టప్‌లుగా నమోదయ్యాయని రాష్ట్రపతి వివరించారు.



## విమానం ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం

ముంబయి జనవరి 28;: మహారాష్ట్రలో జరిగిన విమానం ప్రమాదంలో ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణం చెందారు. బుధవారం 8.45 నిమిషాలకు పుణె జిల్లాలోని బారామతిలో ల్యాండ్ అవుతుండగా విమానం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో సహా ఆరుగురు మృతి చెందారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం కోసం పవార్ ముంబయి నుంచి బారామతికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. విమానంలో ఉన్నవారు సజీవదహనమయ్యారు. 1959 జులై 22న మహారాష్ట్రలో జన్మించారు. మాజీ సిఎం శరద్ పవార్ సోదరుడి కుమారుడు అజిత్, బారామతి నుంచి తొలిసారి ఎంపిగా అజిత్ ఎన్నికయ్యారు. బారామతి నుంచి వరుసగా ఏడుసార్లు ఎంఎల్ఏగా ఎన్నికయ్యారు. ఆరుసార్లు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా సేవలందించారు.

## ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు భూమి పూజ

వార్తా 5 లో



# జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి....

### మంత్రి దాసరి అనసూయ (సీతక్క) మీడియా ప్రతినిధులకు టీ షర్ట్ లను పంపిణీ చేసిన మంత్రి సీతక్క




ములుగు, జనవరి-28 సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు.జాతర కు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు.4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి.ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. ఖ



ప్రజాబలం

29 జనవరి 2026 గురువారం

# భారత్ బిగ్ డీల్...

# కుళ్లుకుంటున్న అమెరికా

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఏడాది పాలన పూర్తి చేసుకున్నారు. తన ఏడాది పాలనలో ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధిస్తూ కాలం వెల్లదీశాడు. మిత్రులు, శత్రువు అనే తేడా లేకుండా 5 నుంచి 200 శాతం వరకు టారిఫ్‌లు విధించారు. దీంతో ప్రపంచంలో చాలా దేశాలు ఈ టారిఫ్‌ల కారణంగా ఇబ్బంది పడుతున్నాయి. చాలా మంది ఉపాధి కోల్పోయారు. భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో చాలా కంపెనీలు ఉత్పత్తి తగ్గించాయి. ఉద్యోగులను తగ్గించాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ఆస్ట్రేలియా, యూకే, సౌత్ ఆఫ్రికాతోపాటు అనేక చిన్న దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. తాజాగా అమెరికాకు సన్నిహితంగా ఉండే యురోపియన్ యూనియన్‌ను మోదీ తన బుట్టలో వేసుకున్నాడు. అమెరికా అధ్యక్షుడు మాటను లెక్క చేయకుండా ఈయూ భారత్‌తో అతిపెద్ద వాణిజ్య ఒప్పందానికి సిద్ధమైంది. భారత్?యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌ఏటీ) ద్వారా లక్షలాది మందికి పెద్ద అవకాశాలు లభిస్తాయని నరేంద్రమోదీ ప్రకటించారు. ఇది అంతర్జాతీయ వ్యాపారంలో మూడింట ఒక భాగాన్ని కలిగి ఉంటుందని వివరించారు. ఇండియా ఎనర్జీ వీక్ (ఐఈడబ్ల్యూ) నాల్గవ సంప్రదింపు ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ, దేశంలో ఇంధన రంగంలో డిమాండ్ ఊపందుకుంటోందని, ఈ ఒప్పందం ద్వారా పెద్ద స్థాయి పెట్టుబడులు ఆకర్షిస్తామని చెప్పారు. ఇది ఉమ్మడి ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేస్తూ, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలను పెంచుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వాస్తవానికి అమెరికాతో వాణిజ్య ఒప్పందం ఎప్పుడో జరగాల్సింది. కానీ అమెరికా కోసం మన దేశ రైతులను పణంగా పెట్టేందుకు మోదీ అంగీకరించడం లేదు. అనేక అంశాల్లో ఏకాభిప్రాయం రావడం లేదు. దీంతో వాణిజ్య చర్చలు నెలల తరబడి సాగుతున్నాయి. దీంతో భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం తగ్గించేందు మోదీ ఒక అడుగు ముందుకు వేసి ప్రపంచ దేశాలతో చర్చలు ప్రారంభించారు. ఒప్పందాలూ చేసుకుంటున్నారు. భారత్?ఈయూ ఒప్పందం కూడా ఇందులో భాగమే. అయితే దీనిని చూసి ఇప్పుడు అమెరికా కుళ్లుకుంటోంది. యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్, తమ దేశం రష్యా?ఉక్రెయిన్ సంఘర్షణను అరికట్టేందుకు ఎక్కువ రాజీలు చేసుకున్నామని, భారత్‌పై చమురు దిగుమతులకు అదనపు పన్నులు విధించామని గుర్తు చేశారు. అయినా ఈయూతో భారత్ సులభంగా ఒప్పందం కుదుర్చుకుందని విమర్శించార. తమ సహకారానికి తగిన గుర్తింపు లభించలేదని ఆక్షేపించారు. ఇది అంతర్జాతీయ వాణిజ్యంలో దేశాల మధ్య పోటీతత్వాన్ని, భౌగోళిక రాజకీయాల ప్రభావాన్ని సూచిస్తోంది.ఈ ఒప్పందం ఈయూ? భారత్‌కు యూరప్ మార్కెట్లలో సులభ ప్రవేశం అందిస్తూ, ఎక్స్‌పోర్ట్‌లను పెంచుతుంది. ఇంధన, ఆటో, టెక్ రంగాల్లో పెట్టుబడులు పెరిగి, ఆర్థిక వేగాన్ని పెంచవచ్చు. అయితే, అమెరికా విమర్శలు భవిష్యత్ వాణిజ్య ఒప్పందాల్లో టెన్షన్లను సృష్టించవచ్చు. రష్యా చమురు విషయంలో భారత్ స్వతంత్ర విధానం కొనసాగితే, యూఎస్‌తో సంబంధాలు బలపడే అవకాశం ఉంది. మొత్తంగా, ఈ డెవలప్‌మెంట్ భారత్ గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదగడానికి సహాయపడుతుంది, ఇతర దేశాలు కూడా భారత్‌వైపు చూసేలా చేస్తుంది.మరో వైపు యూరప్‌లో తయారైన కార్లు (జెర్మన్, ఇటాలియన్ మోడల్స్) ధరలు 20?30% వరకు దిగవచ్చు. ఆలివ్ ఆయిల్, కివీ పండ్లు వంటి ఆహార పదార్థాలు, విస్కీ, వోడ్కా, బీర్, వైన్ లాంటి పానీయాలు, సిద్ధాంగా ప్రాసెస్ చేసిన ఫుడ్ ఐటెమ్స్, పండ్ల రసాలు అందరికీ చౌక అవుతాయి. ఇలాంటి మార్పు ద్వారా మధ్యతరగతి కుటుంబాల ఖర్చులు తగ్గి, జీవన ప్రమాణాలు మెరుగవుతాయి.భారత్ ఎగుమతి చేసే వస్తువుల్లో 90 శాతానికిపైగా యూరోపియన్ మార్కెట్లలో సుంకాలు ఉండవు. టెక్స్‌టైల్స్ రంగం (కాటన్ గార్మెంట్స్, సారీలు, హ్యాండ్‌లూమ్) పెద్దగా ప్రయోజనం పొందుతుంది, ఇటలీ, ఫ్రాన్స్ మార్కెట్లలో డిమాండ్ పెరుగుతుంది. కెమికల్స్ (ఫార్మా ఇంటర్మీడియేట్స్, పెస్ట్‌సైడ్స్) రంగం జర్మనీ, బెల్జియం వర్క్‌షాప్‌లకు సులభ ప్రవేశం పొందుతుంది. ఆభరణాలు (గోల్డ్, డైమండ్ జ్యువెలరీ) స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్‌లో ఎగుమతులు దాదాపు రెట్టింపు అవుతాయని అంచనా. ఇవి లక్షలాది ఉద్యోగాలు సృష్టించి, ఎంఎస్‌ఎంఈలకు బూస్ట్ ఇస్తాయి. మొత్తం వాణిజ్యం వృద్ధి చెంది, జీడీపీ 1 నుంచి 2 శాతం వృద్ధికి దోహదపడవచ్చు.ఈ ఒప్పందం రెండు ప్రాంతాల మధ్య పరస్పర పెట్టుబడులను ప్రోత్సహిస్తుంది. యూరప్ నుంచి టెక్నాలజీ, మెషినరీ దిగుమతులు పెరిగి, భారత పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. భారత్ నుంచి ఐటీ, ఆటో పార్ట్స్ ఎగుమతులు పెరిగి, సరఫరా బలపడుతుంది. అయితే, స్థానిక ఉత్పాదకులు పోటీకి సిద్ధంగా ఉండాలి. మొత్తంగా, ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారత్‌ను గ్లోబల్ ట్రేడ్ హబ్‌గా మార్చి, మధ్య తరగతి ఆదాయాలను పెంచుతుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య స్నేహం గురించి అందరికీ తెలిసిందే. ట్రంప్ మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు భారత ప్రధాని మోదీతో మంచి స్నేహ సంబంధాలను నెరిపారు. కానీ రెండోసారి అధికారంలోకి వచ్చాక ట్రంప్ అసలు స్వరూపం బయటకు రావడం మొదలైంది. ఆపరేషన్ సింధూర్‌ను తానే ఆపానని ట్రంప్ పదే పదే చెప్పుకున్నారు. భారత్ ఖండించినప్పటికీ అమెరికా అధ్యక్షుడి తీరు మారలేదు. అంతే కాదు పాకిస్థాన్‌తో దోస్తీ చేస్తూ.. భారత్‌పై టారిఫ్‌ల బాంబు వేశారు ట్రంప్.అంతే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థను డెడ్ ఎకానమీ అంటూ ట్రంప్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తమ మాట వినకపోతే భారత్‌కు భవిష్యత్తు లేదనేది ట్రంప్ మాటల ఉద్దేశంగత ఏడాది యూకేతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న భారత్.. న్యూజిలాండ్‌తోనూ ట్రేడ్ డీల్ చేసుకుంది. ఒమన్‌తో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు యూరోపియన్ యూనియన్‌తో ఏకంగా మదర్ ఆఫ్ డీల్స్‌గా చెప్పుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. ఆస్ట్రేలియా, కెనడా, చిలీ లాంటి దేశాలతోనూ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి భారత్ చర్చలు జరుపుతోంది. తద్వారా అమెరికాకు ప్రత్యామ్నాయ మార్కెట్లు లభించడంతోపాటు.. మనకు అవసరమైన వనరులను ఈ దేశాల నుంచి పొందడానికి అవకాశం కలగనుంది.ట్రంప్ వైఖరి వల్ల భారత్‌తోపాటు యూరప్ దేశాలు సైతం విసిగిపోయాయి. అమెరికా పొరుగు ఉన్న కెనడాకు సైతం అగ్రరాజ్యం తీరు ఏమాత్రం నచ్చడం లేదు. అమెరికాను మళ్లీ గొప్పదేశంగా నిలబెడతామని టారిఫ్ వార్ మొదలుపెట్టిన ట్రంప్.. ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఇదే సమయంలో అమెరికా తీరుతో విసిగిపోయిన దేశాలు.. బహుళ ధ్రువ ప్రపంచం దిశగా వేగంగా అడుగులేస్తున్నాయి. ఇందులో భారత్ కీలక పాత్ర పోషిస్తోంది.

## రాజశ్యామల యాగం లో పాల్గోన్న మంత్రి దామోదర్ రాజనర్సింహా





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా సమీపంలో దత్తగిరి ఆశ్రమం అద్వర్యంలో లోక కల్యాణార్థం నిర్వహించిన శ్రీ రాజ శ్యామల యాగం లో పాల్గోన్నారు,ఈ సందర్భంగా దత్తగిరి ఆశ్రమం పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ గారి నేతృత్వం లో పండితులు వేద పాఠశాల విద్యార్థులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు,వేద పండితులు తమ మంత్రోచ్చారణతో రాజశ్యామల యాగంను మంత్రి దామోదర్ రాజనర్సింహ చే నిర్వహించారు,అనంతరం పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గోని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల పేదింటి కల నెరవేరుతుంది

## పట్లూరు గ్రామ సర్పంచ్ పరశురాం





**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 28 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో నాగడపల్లి భాగ్య అశోక్ల కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినందున ముగ్గు వేస్తున్న గ్రామసర్పంచ్ పరుశురాం,ఇందిరమ్మ పాలనలో ప్రతి నిరుపేద కుటుంబానికి విడుదలవారీగా ఇల్లు మంజూరు తప్పక వస్తుందని తెలిపారు,ఇల్లు మంజూరు అయినటువంటి వారు ప్రొసీ డింగ్‌ఆర్డర్ ప్రకారం, ఇల్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు,ఇందిరమ్మ ఇల్లు ముగ్గు వేయు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పరుశురాం ,ఉప సర్పంచ్ అఖిల్ ,వార్డు మెంబర్స్ నందు ప్రకాష్ (,నీ ట్ నేమ్) అలియాస్ ఎమ్మెల్యే రాములు ,గోపాల్ ,నర్సింలు ,పృధ్వీరాజ్ , కరోబార్,పాల్గొన్నారు అదేవిధంగా గ్రామంలో రిపేరింగ్ లో ఉన్న టూ పీస్ మోటర్లు వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజలకు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకుంటూ గ్రామ అభివృద్ధి దిశగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని గ్రామ సర్పంచ్ పరుశురాం తెలిపారు



## బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమన్వయకర్తగా

## మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి


**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జహీరాబాద్,కోహిర్,సదాశివపేట,సంగారెడ్డి,ఇస్నాపూర్,గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, జిన్నారం, అందోల్-జోగిపేట్, నారాయణఖేడ్ మున్సిపాలిటీలకు ఎన్నికల సమన్వయకర్తగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డిని మాజీ మంత్రివర్యులు హరీష్ రావు నియమించినసున్నట్లు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తెలిపారు,రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మరింత బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో సమన్వయం మెరుగుపరచడం లక్ష్యంగా మాజీ మంత్రివర్యులు, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఈ నియామకం చేసినట్లు ఆయన వివరించారు. పట్లోళ్ల శశిధర్ రెడ్డి అనుభవం పార్టీకి ఎన్నికల్లో ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## హెల్ప్ లైన్ సెంటర్, కంట్రోల్ రూమ్, మీడియా సెల్ ఏర్పాటు

### కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 233 1495

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రారంభం





**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి - 28 (ప్రజాబలం ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్, మీడియా సెల్ ను ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ సెంటర్ ను జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, మీడియా సెల్ ను అదనపు కలెక్టర్ బుధవారం ప్రారంభించారు.ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పెయిడ్ న్యూస్, ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తికి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని సూచించారు. ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 1800 233 1495 అందుబాటులో ఉంటుందని, ఫోన్ చేసి చెప్పవచ్చని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, శ్రీనివాసాచారి, నవీన్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 28 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా :** తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం, ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, ఇల్లు లేని పేదలకు ఒక వరం లాంటిదని చెప్పుకోవచ్చు, పుల్కల్ మండల పరిధిలోని, ఎస్, ఇటిక్యాల, గ్రామంలో బేగరి అనిత, భర్త బేగరి అనిల్ కుమార్ కు, కాంగ్రెస్ ప్రభుత్వం, వీరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో, బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు యొక్క భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది, గ్రామ పంచాయతీ కార్యదర్శి అరవింద్, గ్రామ నూతన సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్, వీరి ఆధ్వర్యంలో, ముందుగా ఇంటి యజమాని, ఇందిరమ్మ ఇల్లు పునాదికి బెగరి ,అనిల్ కుమార్, కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమం చేపట్టగా, గ్రామపెద్దలు కూడా కొబ్బరికాయలు కొట్టి ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నార, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరవింద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కళాలి సురేందర్ గౌడ్, మాజీ సర్పంచ్, మిను పూరి బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ తలారి ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ భూమక్కల లింగం, కోరుమని ఆదాం, జంగిలి దశరథ్, బేగరీ రత్నయ్య, జంగిలి రవి, తదితరులు పాల్గొన్నారు....

# వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో తొలిరోజు 16 నామినేషన్లు దాఖలు.

## వేములవాడ పట్టణంలో మొదలైన ఎన్నికల రణరంగం.
## ప్రతి వార్డులో త్రిముఖ పోటీ కాయం.
## కొలిక్కిరాని ప్రధాన పార్టీల అభ్యర్థుల వేట.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో వేములవాడ మున్సిపల్ లో ఎన్నికల రణరంగం మొదలైంది. వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులకు గాను నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం రోజున మొదలైంది. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు తొలి రోజున 16 నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. ప్రధాన జాతీయ పార్టీలైన కాంగ్రెస్ పార్టీ నుండి 8 మంది అభ్యర్థులు, బిజెపి పార్టీ నుండి 3, ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ నుండి 5 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. మొదటి రోజున స్వతంత్ర అభ్యర్థులు ఎవరు కూడా నామినేషన్లు దాఖలు చేయలేదు. నామినేషన్ లు దాఖలు చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వేములవాడ పట్టణంలోని 28 వార్డులలో ప్రధాన పార్టీల నుండి త్రిముఖ పోటీ ఏర్పడనుంది. వేములవాడ మున్సిపల్ లోని 28 వార్డులలో బలమైన అభ్యర్థులను పోటీకి నిలపడానికి ప్రధాన పార్టీలు ఇంకా కసరత్తు చేస్తూనే ఉన్నాయి. ప్రతి వార్డులో పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యర్థుల ఎత్తులకు, పై ఎత్తులు వేస్తూ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. అభ్యర్థులు ఖర్చుకు వెనకాడకుండా అప్పుడే ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రధాన పార్టీల నుండి తమకే బీఫామ్ వస్తుందని ధీమాతో అభ్యర్థులు తమ తమ ప్రచారాన్ని ప్రారంభించారు.

# ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్.
## వేములవాడ నామినేషన్ కేంద్రంలో పరిశీలన
## .వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగ్రవాల్ తెలిపారు. బుధవారం రోజున వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ 28వ తేదీ బుధవారం నుండి 30వ తేదీ శుక్రవారం వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ను స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.





నామినేషన్ కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. వేములవాడ మున్సిపల్ లో 28 వార్డులకు సంబంధించి, పదిమంది ఆర్వోలు, పదిమంది ఏ ఆర్ ఓ లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించమని తెలిపారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టీ లను నియమించామని వివరించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫీడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. మున్సిపల్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. వారి వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. జిల్లా యంత్రాంగం, మున్సిపల్, పోలీసుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. నామినేషన్ కేంద్రాలలో ఓటరు జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, ఇతర ఏర్పాట్లను పరిశీలించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని, సీసీ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. నామినేషన్ కేంద్రంలో గడియారం ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డిఓ రాదాబాయి, వేములవాడ అర్బన్ తాసిల్దార్ జయంత్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర నాయకులు రజనీకుమారి యాదవ్.
# టిఆర్పి పార్టీలోకి జర్నలిస్టు తొగరి కరుణాకర్ వేములవాడ.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బీసీల హక్కుల సాధనకై ఏర్పడ్డ తెలంగాణ రాజ్యాధికార పార్టీ మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి వేములవాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు తొగరి కరుణాకర్ ను ఆ పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి రజని కుమార్ యాదవ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గుర్రం మల్లేశం గౌడ్ పార్టీలోకి సాదరంగా కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజని కుమార్ యాదవ్ మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం ఏర్పడ్డ ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ లో 39 వార్డులలో, వేములవాడ మున్సిపల్ 28 వార్డులలో పార్టీ తరఫున అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున పోటీ చేయాలని అనుకున్న అభ్యర్థులు జిల్లా పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. అలాగే వేములవాడ పట్టణంలోని అన్ని వార్డులలో అభ్యర్థులు పోటీ చేసే వారికి పార్టీ బీఫామ్ ఇస్తామని, వేములవాడ పట్టణంలో తోగరి కరుణాకర్ ను సంప్రదించాలని తెలిపారు. వేములవాడ పట్టణం తరపున నియామకమైన తోగరి కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వాలని, ఎవరైనా వేములవాడ మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేయాలని అనుకుంటే తనను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అఖిల్ పాషా, సిరిసిల్ల నాయకులు మల్లేష్, వేములవాడ నాయకులు కోరేపు అనిల్, లాలా శేఖర్, దుర్గాప్రసాద్, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్న గారి మాధవి లత
## . గత మున్సిపల్ ఎన్నికలలో 28 వార్డులో స్వల్ప తేడాతో ఓటమి.
## కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ మున్సిపల్ 28వ వార్డుకు చెందిన గోపన్న గారి మాధవి లత వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆమెకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని ఆది శ్రీనివాస్ సూచించారు.గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. వేములవాడ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు అండగా ఉండాలని ప్రభుత్వ విప్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి...

## జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్, ఐఏఎస్
## మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సాధారణ పరిశీలకుల సమీక్ష
## ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు,బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు,నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని,రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు,అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు,సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు,ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి,వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి,అఖిలేష్ రెడ్డి,అరుణ,తులచ్య నాయక్, జగదీష్,కిరణ్ కుమార్,చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు గురిచేసే వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి...

## ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి
## :అడిషనల్ కలెక్టర్ పాండు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు,మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు,శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు,ఎస్ఎస్ టి,ఎఫ్ఎస్ టి,జోనల్ అధికారుల విధులు,బాధ్యతలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు,ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని,సూచించారు,ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు,మద్యం,ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు,తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు,ఈ సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎం సి సి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి. అధికారులు పాల్గొన్నారు.

# వ్యక్తిని కాపాడిన డి(స్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా,జనవరి 28 ( ప్రజాబలం ప్రతినిధి )**మానేరు వాగులో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన వ్యక్తిని డి(స్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ ధైర్యసాహసాలతో కాపాడారు.తంగలపల్లి గ్రామానికి చెందిన సుర నవీన్ (వయస్సు: 27) అనే వ్యక్తి ఈరోజు సాయంత్రం తంగలపల్లి బ్రిడ్జి వద్ద మానేరు వాగులోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు.ఆ సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటువైపు వెళ్తున్న డి(స్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్ వెంటనే స్పందించి వాగులోకి దూకి ఆ వ్యక్తిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి ఆ వ్యక్తితో మాట్లాడి కౌన్సెలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించి ప్రాణాపాయం లెక్కచేయకుండా వ్యక్తిని రక్షించిన డి(స్ట్రిక్ట్ గార్డ్ కానిస్టేబుల్స్ గంగరాజు, అనిల్‌లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

# నామినేషన్ కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి – 28 (ప్రజా బలం ప్రతినిధి)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా నామినేషన్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు.జంపన్న వాగు లో భక్తుల పుణ్య స్నానాలు

**.ప్రజాబలం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 :** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు.రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘ శుద్ధ పౌర్ణమి రోజున జరిగే మహా జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం అనవాయితీ గా వస్తుంది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జంపన్న వాగులో ఇసుకతో వన దేవతల ప్రతిమలు ఏర్పాటు చేసి కొబ్బరి కాయ పసుపు కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శివ సత్తుల పునకాలతో జంపన్న





వాగులో ::పదివేల దండలే తల్లి" అబ్బిస్సా అంటూ సమ్మక్క తల్లికి పబ్బతి పడుతూ పుణ్య స్నానాల ఆచరించి వన దేవతలకు ఓడి బియ్యం బంగారం సమర్పించి తమ మొక్కలను చెల్లించి తమ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఇంటి ఇలవేల్పుగా ఆరాధిస్తున్నారు.

# సొంత గూటికి చేరిన మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి28(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ – జోగిపేట, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, తుపాకుల, సునీల్ కుమార్, తన అనుచరులతో కలిసి, బుధవారం సంగారెడ్డి లోని మంత్రి నివాస గృహంలో, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ తో పాటు, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి, శ్రీ దామోదర్ రాజనర్సింహ, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు, ఈ సందర్భంగా మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ, అనిల్ కుమార్ కు, పార్టీ కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, అనంతరం మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రతి ఒక్కరూ ఐక్యంగా కట్టుదిట్టంగా, పనిచేయాలని, రానున్న మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించడమే, లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కష్టపడి పనిచేస్తూ, ప్రజలు నమ్మకాన్ని మరింత బలపరచాలని, మంత్రి దామోదర్ రాజనర్సింహ, దిశా నిర్దేశం చేశారు...

# ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరకు పోటెత్తిన భక్తజనం

## భక్తులతో కిక్కిరిసిన మేడారం జాతర ప్రాంగణం
## క్యూ లైన్లు భక్తులతో నిండిపోయాయి
## సారలమ్మ రాకకు అన్ని ఏర్పాట్లు పూర్తి
## తల్లుల రాకకు ముస్తాబైన గద్దెల ప్రాంగణం
## కాసేపట్లో గద్దెలకు చేరుకోనున్న సారలమ్మ, పగిడిద్దరాజులు, గోవిందరాజులు



గిరిజన సంప్రదాయ పద్ధతిలో తల్లులకు స్వాగతం పలుకుతున్న స్థానికులు. ప్రజాబలం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 :: ఘనంగా ప్రారంభమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర

?మేడారం, అశేష భక్తజన సందోహం నడుమ ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహాజాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జాతర తొలిరోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహాజాతర అంకురార్పణ జరుగుతుంది.

?ముఖ్య విశేషాలు:

?గద్దెల శుద్ధీకరణ: బుధవారం ఉదయం 11:00 నుండి 12:00 గంటల మధ్య సమ్మక్క, సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు.

?ఆదివాసీ సంప్రదాయం: గొట్టు గోత్రాల ప్రకారం, ఆదివాసీ సాంప్రదాయ పద్ధతుల్లో పీఠ ముగ్గులు వేసి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర సారెలను సమర్పించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

?సారలమ్మ రాక: సాయంత్రం సమయంలో కన్నెపల్లి నుంచి హనుమంతుని రక్షా కవచం (నీడ) లో సారలమ్మ దేవత బయలుదేరి, రాత్రి 9:00 నుండి 10:00 గంటల మధ్య మేడారం గద్దెలకు చేరుకుంటారు.




?దేవతల ఆగమనం: అదేవిధంగా కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను పూజారులు మేడారం గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్టిస్తారు.

?కళ్యాణ మహోత్సవం: మాఘ శుద్ధ పౌర్ణమి వెన్నెలలో సమ్మక్క అమ్మవార్లకు, పగిడిద్ద రాజులకు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు.

?ఈ సందర్భంగా మేడారం ప్రధాన పూజారి సిద్ధబోయిన అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. భక్తులందరూ అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని, ప్రభుత్వం మరియు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

# జోరందుకున్న నామినేషన్లు




**రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి-28 (ప్రజాబలం ప్రతినిధి)**సిరిసిల్ల , వేములవాడలో జోరందుకున్న నామినేషన్లురాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల నగారా మోగడంతో నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. తాజా సమాచారం ప్రకారం: సిరిసిల్ల: అత్యధికంగా 20 నామినేషన్లు దాఖలయ్యాయి.వేములవాడ: ఇప్పటివరకు 16 నామినేషన్లు నమోదయ్యాయి.ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగా తరలివచ్చి నామినేషన్ పత్రాలను సమర్పించారు.

2nd ORDINARY ELECTIONS TO MUNICIPALITIES & MUNICIPAL CORPORATIONS, 2026
PROFORMA-I
Report on filing of Nominations for Ward Members
(To be generated through Te-poll and sent every day from the date fixed for receipt of Nominations till the last date for receipt of nominations)
(i.e., from 28.01.2026 to 30.01.2026)

Name of the District:Rajanna Sircilla
Name of ULBs:Sircilla
Total No. of Wards:39

Date:.28. 01.2026

| Sl.no. | Name of ULB | Total Number of Wards | No. of Nominations filed | | Political Partywise - Total No. of Nominations filed (Cumulative) | | | | | | | | | | | Total Nominatio ns filed (As on date) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | No. of Candidates | No. of Nominations Filed | AAP | BSP | BJP | CPI(M) | INC | AIMIM | BRS | TDP | YSRCP | Recognised Parties in other States & other Registered Political Parties with TGSEC | Independents | |
| 1 | Sircilla Municipality | 39 | 20 | 20 | 0 | 0 | 5 | 0 | 4 | 0 | 11 | 0 | 0 | 0 | 0 | 20 |

Commissioner & ADEA
Sircilla Municipality

# నగరంలోని కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 46 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ




హైదరాబాద్ జనవరి 28 నగరంలోని కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న 46 మంది ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సీఐలకు బదిలీ, సీపీ ఆఫీసు వెయింటింగ్‌లో ఉన్న పలువురికి పోస్టింగ్‌లు ఇచ్చారు. 32 మంది సీఐలకు కొత్త పోస్టింగ్ ఇస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.ఐటీ సెల్‌లో సీఐగా పనిచేస్తున్న జి.రాజేందర్ గౌడ్‌ను వారాసిగూడ సీఐగా, స్పెషల్ బ్రాంచ్‌లో ఉన్న ఎస్.రాఘవేంద్రను మంగళ్‌హట్, గోషామహల్ ట్రాఫిక్‌లో ఉన్న జె.రాజశేఖర్‌ను టాస్క్‌ఫోర్స్ సీఐగా బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న ఇమ్యానల్‌ను సుల్తాన్‌బజార్ ట్రాఫిక్, రాజును గోషామహల్ ట్రాఫిక్ సీఐగా బదిలీ చేశారు.

## ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు భూమి పూజ







హైదరాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 28 : పటాన్చెరువు మండలం ఖర్ధనూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ భవన నిర్మాణ పనులు రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...పటాన్చెరువు ఇండస్ట్రియల్ ఏరియాతో తనకు వ్యక్తిగత అనుబంధం ఉందని తెలిపారు. గతంలో ఇక్కడ తన కంపెనీ ఉండేదని,అప్పట్లో భూమి సమస్యలు, ల్యాండ్ కేసుల కారణంగా కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ల్యాండ్ తగాదాలు లేకుంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన ధరణి వ్యవస్థ వల్ల అనేక అక్రమాలు జరిగాయని, ఎక్స్ట్రా రిజిస్ట్రేషన్లు, దందాలు పెరిగాయని విమర్శించారు. భూమి కొనుగోలు,అమ్మకాలు చేసే సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలనే లక్ష్యంతోనే 'భూభారతి' వ్యవస్థను ప్రవేశపెట్టామని తెలిపారు. దీని ద్వారా భూములకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన అన్నారు.ప్రజలకు సులభమైన, పారదర్శకమైన భూ పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు సర్పంచ్ ఉప సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా

# తెలంగాణ డిజాస్టర్ మేనేజిమెంట్

### రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
### రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
### క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ ( డిజాస్టర్ మేనేజిమెంట్) విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ఫైర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ఫైర్ సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ-విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేకపోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటులో ఉంది. ఈ వ్యవస్దను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమీషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమీషనర్ రంగనాథ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

***<u>మేడారం జాతర ఏర్పాట్లపై మంత్రి పొంగులేటి ఆరా</u>***

మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో సచివాలయం నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రిగారు మాట్లాడారు. తొలిరోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి మంత్రిగారు ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో



ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

# బెంగాల్ పై కమలం గురి

న్యూఢిల్లీ, జనవరి 28, 2026లో జరిగే ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఐదు రాష్ట్రాల్లో బీజేపీకి అత్యంత కీలకమైన రాష్ట్రం పశ్చిమ బెంగాల్. 2021లో బీజేపీ కేవలం 76 సీట్ల వద్దనే ఆగిపోయింది. ఈ ఎన్నికల్లో బీజేపీ తీవ్రంగా పోరాడింది. సీఎం మమతా బెనర్జీని ఓడించింది. కానీ ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సీట్లు సాధించలేదు. 15 ఏళ్లుగా బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ముస్లిం ఓటర్లకు అండగా ఉంటూ హిందువులకు దూరంగా ఉంది. ఈ నేపథ్యంలో బీజేపీ అధికారంలోకి రావడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తోంది. జేపీ నడ్డా నేతృత్వంలో రాష్ట్ర వ్యూహం రూపొందించారు.ఈ క్రమంలో జేపీ.నడ్డా బెంగాల్ కీలక సమావేశం నిర్వహించారు. విభేదాలు తొలగించే ప్రయత్నం చేశారు. కీలక బాధ్యలు అప్పగించారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆయుష్మాన్ భారత్, జీ రామ్‌జీ అమలవుతాయి. ఈ అంశాన్ని బెంగాల్ ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఒక ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నడ్డా మార్గదర్శకత్వంలో వచ్చిన మరో కీలకం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూలో బీజేపీ ఓట్లు తొలగకుండా చూశారు. నవంబర్ 24న బీజేపీ మొత్తం రాష్ట్రాన్ని ఐదు కీలక జోన్లుగా విభజించింది. ప్రతీ జోన్‌కు ఒక సంఘటన కార్యదర్శిని నియమించింది. వీరు స్థానిక నాయకులను కలుపుకుని విస్తృతంగా తిరుగుతూ పనిచేస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కీలకంగా పనిచేసిన పవన్ రాణాకు బెంగాల్‌లో కీలక బాధ్యతలు అప్పగించారు.ప్రతీ నియోజకవర్గానికి ఎంపీ లేదా సీనియర్ నాయకుడిని నియమించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా చేసి, ప్రతి జోన్‌కు సంఘటన కార్యదర్శి నియమించారు. ఢిల్లీ ఎన్నికల హీరో పవన్ రాణాను బెంగాల్‌లో బాధ్యతలు ఇచ్చారు. కోల్‌కతా, దక్షిణ బెంగాల్ (24 పర్గణాలు)లో సీట్లు పెంచాలని లక్ష్యం. 15 ఏళ్ల అధికారంలో మమతా ప్రభుత్వం ముస్లిం ఓట్లపై ఆధారపడి హిందువులను కంగోరు చేసిందని ఆరోపణ. విలేజ్ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఓటర్లను ఆకర్షిస్తోంది. 2021లో బీజేపీ 76 సీట్లకు ఆగినా, ప్రభుత్వ ఏర్పాటు కలిగలేదు.ముఖ్యంగా బీజేపీ దృష్టి కోల్‌కతా, దక్షిణ బెంగాల్‌పై ఎక్కువగా ఉంది. నార్త్, సౌత్ 24 పరగణాల్లో 64 సీట్లు ఉంటాయి. 2016లో బీజేఈ కేవలం ఒక సీటు, 2021 ఐదు సీట్లు గెలిచింది. ఇక్కడ సీట్లు పెంచాలని బీజేపీ భావిస్తోంది. కోల్‌కతా మెట్రోపాలిటన్ ఏరియాల్లో 2016, 2021లో బీజేపీ ఒక్క సీటు కూడా గెలవలేదు. ఈ ఏరియాను కూడా ప్రత్యేకంగా పనిచేస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ కూడా ఓటర్లను ఆకట్టుకునేందుకు విలేజ్ వలంటీర్ వ్యవస్థను అమలు చేస్తోంది. వెల్ఫేర్ కమిటీ పేరుతో వెయ్యి మందిని నియమించింది. దానిని అధిగమించి బీజేపీ అధికారంలోకి రావాలని భావిస్తోంది. ఇక కేరళ, తమిళనాడులో బీజేపీకి బాగా టఫ్ పోటీ ఉంటుంది.

అస్సోం, పుదుచ్చేరీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. మళ్లీ గెలిచే అవకాశం ఉంది. అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్న ఏకైక రాష్ట్రం పశ్చిమబెంగాల్. అందుకే ఫలితాలను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నిస్తోంది.

ప్రజల అసంతృప్తి, విభేదాలు తొలగించిన నడ్డా వ్యూహం బీజేపీకి అనుకూలం. 24 పర్గణాలు, కోల్‌కతాలో సీట్లు పెరిగితే అధికార మార్పు సాధ్యమే. తృణమూల్ వెల్ఫేర్ ప్లాన్లు సవాలు, కానీ బీజేపీ కేంద్ర పథకాల ప్రచారంతో ఆధిపత్యం స్థాపించవచ్చు.

ఇది 2026 ఎన్నికల్లో బీజేపీకి కీలక విజయానికి దారితీస్తుంది.

# రోజుకో మలుపు తిరుగుతున్న స్వామిజీ, యోగి వివాదం

లక్నో, జనవరి 28, (న్యూస్ పల్స్) ఉత్తర్ ప్రదేశ్‌లో శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద, సీఎం యోగి ఆదిత్యనాథ్ మధ్య వివాదం ముదురుతోంది. మౌని అమావాస్య రోజున ప్రయాగ్‌రాజ్ మాఘ మేళాకు వచ్చిన స్వామిజీని అధికారులు అడ్డుకోవడం, పవిత్ర స్నానం చేయలేకపోవడం ఘర్షణకు దారితీసింది. సీఎం వ్యాఖ్యలకు స్వామీజీ కౌంటర్ ఇవ్వగా, యూజీసీ నిబంధనలపై కూడా స్వామీజీ స్పందించారు. ఈ నేపథ్యంలో, సీఎం యోగి, ప్రధానికి మద్దతుగా ఒక అధికారి రాజీనామా చేయడం ఈ వివాదం మరో మలుపు తిరిగింది. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతికి మధ్య జరుగుతున్న వివాదం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. తాజాగా, అయోధ్యకు చెందిన ఒక సీనియర్ అధికారి.. సీఎం యోగి, ప్రధానమంత్రి, రాజ్యాంగానికి మద్దతుగా తాను రాజీనామా చేస్తున్నానని చెబుతూ తన పదవికి రాజీనామా చేశారు. ప్రయాగ్‌రాజ్ మాఘ మేళాకు తన అనుచరులతో త్రివేణి సంగమానికి వచ్చిన స్వామి అవిముక్తేశ్వరానందను అధికారులు అడ్డుకుని, రథం దిగి నడుచుకుంటూ వెళ్లాలని అభ్యంతరం చెప్పిన సంగతి తెలిసిందే. ఇది చిలికి చిలికి గాలివానలా మారినట్టు పోలీసులు సాధువుల మధ్య తోపులాటకు దారితీసింది. ఆ సందర్భంగా రథాన్ని సంగమానికి దూరంగా తీసుకెళ్లడంతో శంకరాచార్య పవిత్ర స్నానం చేయలేకపోయారుదీనిని తనకు జరిగిన అవమానంగా పేర్కొంటూ.. స్వామీజీ అక్కడే తన శిష్యులు, అనుచరులతో కలిసి నిరసనకు దిగారు. ఇది శంకరాచార్య, సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. శంకరాచార్య పేరు ప్రస్తావించకుండానే రామాయణంలో హనుమంతుడిని మోసం చేయడానికి సాధువు వేషం వేసుకున్న 'కాలనేమి' అనే రాక్షసుడిని ఉద్దేశిస్తూ అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. దీనికి కౌంటర్ ఇచ్చిన శంకరాచార్య.. యోగి ప్రస్తుతం రాజకీయ నాయకుడని, తనలాంటి సాధువుల మాదిరిగా మతపరమైన అంశాలకు జోలికి రావద్దని హెచ్చరించారు"రాజకీయ నాయకుడు అయిన ముఖ్యమంత్రి విద్య, ఆరోగ్యం, శాంతిభద్రతలు లేదా రాష్ట్ర శ్రేయస్సు గురించి మాట్లాడటం లేదు. ఆయన కాలనేమి గురించి, మతం, నాస్తికత్వం గురించి మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రి తన రాష్ట్ర శ్రేయస్సు గురించి చర్చించాలి. మతానికి సంబంధించిన విషయాన్ని మత పెద్దలకే వదిలివేయాలి' అని ఆయన అన్నారు.అలాగే, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు, హెల్ప్‌లైన్‌లు, పర్యవేక్షణ బృందాలు ఏర్పాటుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నోటిఫై చేసిన కొత్త నిబంధనల వివాదం జోలికి కూడా శంకరాచార్య వెళ్లారు.ప్రభుత్వ నిబంధనలను జనరల్ కేటగిరీ విద్యార్థులు, పలువురు రాజకీయ నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనిపై స్వామీజీ మాట్లాడుతూ'ఏ కులం కూడా సహజంగా అన్యాయం చేయదు.. అన్యాయంగా వ్యవహరించేది వ్యక్తులే. ప్రతి కులంలో మంచి, చెడు రెండు రకాల వ్యక్తులు ఉంటారు. ఒక వ్యక్తి అన్యాయం చేయవచ్చు, కానీ మొత్తంగా ఏ కులాన్ని న్యాయంగా లేదా అన్యాయంగా ముద్ర వేయకూడదు. ఒక కులాన్ని మరొక కులానికి వ్యతిరేకంగా నిలబెట్టడం ద్వారా, మీరు తప్పుదారిలో వెళ్తున్నారు.. ఇది హిందూ మతానికి చాలా హాని కలిగించవచ్చు. కాబట్టి, ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు.

ఈ క్రమంలో మంగళవారం రాజీనామా చేసిన అయోధ్య డిప్యూటీ జీఎస్టీ కమిషనర్ ప్రశాంత్ కుమార్ సింగ్.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , ప్రధాని మోదీ, ఇతరులకు జరిగిన అవమానాన్ని తాను సహించలేనని ఆయన పేర్కొన్నారు. 'ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి, హోంమంత్రికి, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి మద్దతుగా, ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనలకు అనుగుణంగా నేను రాజీనామా చేశాను. సమాజాన్ని విభజించే లక్ష్యంతో అవిముక్తేశ్వరానంద చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి' అని సింగ్ అన్నారు.ముఖ్యమంత్రిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. 'ఈ ప్రభుత్వానికి నేను రుణపడి ఉన్నాను.. రోబోలా కేవలం జీతం తీసుకోవడం నా విధి కాదు. యోగి ఆదిత్యనాథ్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, ఈ అవమానాన్ని నేను సహించలేను' అని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ వ్యాఖ్యానించారు. యూజీసీ అంశంపై రాజకీయాలు చేయడం తనను బాధించిందని, రాజీనామా ఆమోదం తర్వాత సామాజిక సేవను మొదలుపెడతానని తెలిపారు.

## కాంట్రావర్శీకి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న చిన్మయి...

హైదరాబాద్, జనవరి 28, సినిమా ఇండస్ట్రీలో మన పని మనం చేసుకుంటూ ముందుకు సాగితే అందరికి మంచిది. అలా కాదని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతూ మనకు అవసరం ఉన్నా లేకపోయినా ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకొని వాళ్ళు చేసే కామెంట్స్ కి రియాక్ట్ అవ్వడం వల్ల ప్రేక్షకుల దృష్టిలో బ్యాడ్ నేమ్ ని మూట కట్టుకొనే అవకాశం ఉంది. ఇండస్ట్రీ లో ఎలాంటి కాంట్రవర్సీ లేనివారికే అవకాశాలు వస్తాయి. ఇక సింగర్ చిన్మయి విషయానికి వస్తే సినిమా ఇండస్ట్రీ గురించి గాని, లేడీస్ కి సంబంధించిన విషయాల్లో గాని ఆమె చాలా తొందరగా రియాక్ట్ అవుతుంది. ఇక రీసెంట్ గా శివాజీ హీరోయిన్స్ డ్రస్సుల గురించి మాట్లాడినప్పుడు ఆమె పలు రకాల కామెంట్లు చేసింది. ఆమె మీద పలు విమర్శలు రావడంతో కామ్ అయిపోయింది. ప్రస్తుతం చిరంజీవి సైతం రీసెంట్ గా ఒక ఈవెంట్లో ఇండస్ట్రీ అందరిని ఆదరిస్తుంది. ఓన్ టాలెంట్ ని ప్రదర్శిస్తూ ముందుకు సాగాలి, కాస్టింగ్ కౌచ్ లు ఉండవు. మనం మన లక్ష్యం మీద ఫోకస్ పెట్టి ముందుకు సాగితే మనల్ని ఎవరూ ఆపలేరు అంటూ ఆయన కామెంట్స్ చేశారు.దానికి చిన్మయి కౌంటర్ ఇస్తూ ఇండస్ట్రీలో చాలామంది కాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కొంటున్నారు. ప్రతి ఒక్క అమ్మాయికి అవకాశం రావాలంటే కాస్టింగ్ కౌచ్ పేరుతో చాలా రకాలుగా వాళ్లను వేధిస్తున్నారు అంటూ ఆమె కౌంటర్ అయితే ఇచ్చింది. దీని మీద నెటిజన్లు సైతం విమర్శలు చేస్తున్నారు.చిరంజీవి మాట్లాడింది ఏమిటి నువ్వు చెప్పిన సమాధానం ఏంటి నీ సంకల్పం గట్టిదైతే నువ్వు టాప్ లెవెల్ కి వెళ్ళిపోతావు. అంటూ చిరంజీవి చెబితే నువ్వు మాత్రం ఎంత టాలెంట్ ఉన్నా కాస్టింగ్ కౌచ్ లు ఎదుర్కోక తప్పదు అంటూ మాట్లాడడం సరైనది కాదు అంటూ కామెంట్స్ చేస్తున్నారు.అయిన అవసరం ఉన్నా లేకున్నా ప్రతి విషయంలో నువ్వు తల ఎందుకు తలదురుస్తున్నావ్ అంటు చిన్మాయి ని సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేస్తున్నారు?ఇక ఇప్పటికైనా చిన్మయి తన వైఖరిని మార్చుకొని ముందుకు సాగితే మంచిది. లేకపోతే ఆమెకు ఇండస్ట్రీలో అవకాశాలు వచ్చే ఛాన్సులైతే లేవు

## వినుకొండలో మైనర్ బాలికపై అత్యాచారం.. ఫిర్యాదు చేశారనే కక్షతో కుటుంబంపై దాడి

వినుకొండపల్నాడు జిల్లా వినుకొండలో మైనర్ బాలికపై యువకుడు అత్యాచారానికి పాల్పడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారనే కక్షతో నిందితుడు బాలిక కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడి చేయడం మరో దారుణంగా మారింది.

అత్యాచారానికి పాల్పడ్డ బాజీవలి, అతని బంధువులతో కలిసి బాలిక కుటుంబంపై దాడి చేసి, ఇంట్లోని ఫర్నిచర్ను ధ్వంసం చేశాడు. బాధిత కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ అఘాయిత్యానికి ఆగ్రహించిన స్థానికులు నిందితుడు బాజీవలిని పట్టుకుని దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిపై పొక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.


## అంగరంగ వైభవంగా ఏలూరులో అమ్మవార్ల కొర్ల బండి ఊరేగింపు జాతరకు పెద్ద ఎత్తున పోటెత్తిన భక్తులు

ఏలూరులో ఐదు ప్రాంతాలలో నిర్వహిస్తున్న జాతర మహోత్సవం ముగింపు ఘట్టం కొర్రలు బండి ఊరేగింపు అట్టహాసంగా జరిగింది. నగరంలో దక్షిణపు వీధి, తూర్పు వీధి, పవర్ పేట, ఆదివారం పేట లక్ష్మీ వారపు పేట ప్రాంతాల్లో జాతర మహోత్సవ సందర్భంగా శ్రీ గంగానమ్మ అమ్మవారిని కొర్రలు బండిపై సాగనంపే కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. కొర్ల బండి పై అమ్మవారి వేషధారణలో ఉన్న పంబల పూజారి ఆశీస్సులు తీసుకోవడం కోసం భక్తులు భారీగా పోటీ పడ్డారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. డ్రోన్లు సీసీ కెమెరా సహాయంతో నిఘా పెట్టి పర్యవేక్షించారు. 15 కిలో మీటర్లు పొడవునా అమ్మవార్లు ఉత్సవ ఊరేగింపులో మేళ తాళాలతోనూ చిత్ర విచిత్ర వేషధాలతోనూ బాణా సంచాలతో.. డిజె సౌండ్ లతో తీన్మార్లు వాయిద్యాలతో అమ్మవారిని ఘనంగా సాగనంపే కార్యక్రమాన్ని కనులు పండుగ నిర్వహించారు. ఈ విధంగా అర్ధరాత్రి వరకు అమ్మవారిని ఘనంగా సాగనంపుతూ ఊరు పొలిమేర్లలో కొర్ల బండి విడిచిపెట్టారు. అక్కడితో జాతర మహోత్సవం ముగిసింది.

## అణగారిన వర్గాలకు బహుజ న రాజ్యనీతోనే న్యాయం – బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య

పెద్దపల్లి స్వాతంత్ర భారతంలో 78 ఏళ్లు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాలేదని, వారి సమస్యలను ఎలుగెత్తి చాటేందుకే బీఎస్పీ పోరాడుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య పేర్కొన్నారు. పె ద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు 78 ఏళ్ల బహుజనుల గోస కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఇరికిల్ల రాజనర్సయ్య మాట్లాడుతూ రాబోయే మున్సిపాలి టీ, కార్పొరేషన్ ఎన్నికల కోసం బహుజన్ సమాజ్ పార్టీ సమరోత్సాహంతో సిద్ధంగా ఉందని ప్రకటించారు. జిల్లా లోని అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులను బరిలోకి దించుతున్నామని, ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జోనల్ ఇంచార్జ్ వరికిల్ల మల్లేష్,ఇంచార్జ్ పేగ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్, జిల్లా ఈ.సి.సభ్యులు బొంకురి రమేష్, జిల్లా మహిళా కన్వీనర్ కాంపెల్లి అనిత, పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బోంకురి దుర్గయ్య, రామగుండం అధ్యక్షులు జనగామ లింగయ్య,ఇంచార్జ్ జింక ఉదయ్, ప్రధాన కార్యదర్శి సాతురి అనిల్, పట్టణ అధ్యక్షురాలు రామిళ్ళ శారద తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన మేడారం మహాజాతర వనదేవతల కొలువుకు వేళాయె




వరంగల్, జనవరి 28, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర నేటి నుంచి ప్రారంభమైంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. సాంకేతికతను ఉపయోగించి భద్రతను పటిష్ఠం చేశారు. భక్తుల సౌకర్యార్థం అనేక వసతులు కల్పించారుఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర నేటి నుంచి నాలుగు రోజుల పాటు ఘనంగా జరగనుంది. రెండేళ్లకోసారి జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుక ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో కోలాహలంగా ప్రారంభమైంది. కోట్ల మంది భక్తుల కొంగుబంగారమైన వనదేవతలు గద్దెలపై కొలువుదీరే శుభఘడియలు ఆసన్నమవడంతో.. అటవీ ప్రాంతమంతా భక్తజన సంద్రమైంది. నేటి నుంచి ఈ నెల 31 వరకు నాలుగు రోజుల పాటు వైభవంగా సాగే ఈ జాతరకు ప్రభుత్వం సుమారు రూ.251 కోట్ల నిధులతో భారీ ఏర్పాట్లు చేసింది.మేడారం జాతరలో మొదటి ఘట్టం సారలమ్మ రాకతో మొదలవుతుంది. ఇవాళ సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మను ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం పూజారులు గద్దెపైకి తీసుకొస్తారు. అదే సమయంలో మహబూబాబాద్ జిల్లా పూనుగొండ్ల నుంచి సమ్మక్క భర్త పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజులు పెళ్లికొడుకుల రూపంలో కాలినడకన మేడారానికి చేరుకుంటారు. జాతరలో అత్యంత కీలక ఘట్టం గురువారం నాడు జరిగే సమ్మక్క ఆగమనం. చిలుకలగుట్టపై నుంచి కుంకుమభరిణ రూపంలో ఉన్న సమ్మక్కను పూజారులు గద్దెపైకి తెచ్చే సమయంలో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పిస్తారు. శుక్రవారం నాడు భక్తులు దేవతలకు నిలువెత్తు 'బంగారం' (బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం దేవతల 'వన ప్రవేశం'తో ఈ మహాక్రతువు ముగుస్తుంది.ఈ ఏడాది సుమారు కోటిన్నర మంది భక్తులు మేడారానికి వస్తారని అంచనా. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం గద్దెల ప్రాంగణాన్ని పునర్నిర్మించడంతో పాటు, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించింది. రవాణా సౌకర్యం కోసం ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. వైద్యారోగ్య శాఖ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయగా.. విద్యుత్, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా కోసం 21 శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. గిరిజన సంప్రదాయాలను గౌరవిస్తూనే.. ఆధునిక వసతులతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉంది.ఈసారి మేడారం జాతరలో సాంకేతికత ప్రధాన ఆకర్షణగా నిలిచింది. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు. జనసమూహాన్ని పర్యవేక్షించడంతో పాటు, జాతరలో తప్పిపోయిన చిన్న పిల్లలను, వృద్ధులను ముఖ గుర్తింపు ద్వారా త్వరగా గుర్తించేందుకు ఈ టెక్నాలజీ తోడ్పడుతోంది. వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, డ్రోన్ల నిఘాతో జాతరను హైటెక్ హంగులతో నిర్వహిస్తున్నారు.పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు పయనంజాతరలో భాగంగా మంగళవారమే పగిడిద్దరాజు పయనం మొదలైంది. పూనుగొండ్ల గ్రామంలోని పెనుక వంశీయుల ఆధ్వర్యంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి, సుమారు 62 కిలోమీటర్ల మేర అటవీ మార్గంలో కాలినడకన మేడారానికి తీసుకువస్తున్నారు. ఆదివాసీల డోలు వాయిద్యాలు, శివసత్తుల పూనకాల మధ్య సాగే ఈ ఊరేగింపు భక్తిభావంతో సాగుతోంది. ఇవాళ సాయంత్రానికి పగిడిద్దరాజు మేడారం చేరుకోవడంతో జాతరలో తొలి ప్రధాన ఘట్టం పూర్తవుతుంది.

# అంతకంతకు పెరుగుతున్న గ్యాప్

హైదరాబాద్, జనవరి 28, తెలంగాణ రాష్ట్రంలో ఒక విచిత్రమైన రాజకీయ పరిస్థితి నెలకొంది. వాస్తవానికి అధికారపక్షం వర్సెస్ ప్రతిపక్షం అన్నట్టుగా రాజకీయాలు సాగుతాయి. కానీ, తెలంగాణ రాష్ట్రంలో స్వపక్షంలోనే విపక్షం ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దీనికి తోడు నేతలు ఎవరికి వారుగా మీడియాకు లీకులు ఇస్తున్న నేపథ్యంలో.. ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలపాటు అధికారంలో భారత రాష్ట్ర సమితి ఉంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. సహజంగానే కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం అధికంగా ఉంటుంది. అందువల్ల నేతలు ఎవరికి వారు అన్నట్టుగా మాట్లాడుతుంటారు.హై కమాండ్ కూడా ఈ తరహా నేతల విషయంలో చూసీచూడనట్టు వ్యవహరిస్తూ ఉంటుంది. చర్యలు తీసుకునే విషయంలో కాస్త వెనకా ముందు ఆలోచిస్తూ ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ అలా చేయడం వల్లే పరిస్థితి ఇప్పుడు ఇక్కడ దాకా వచ్చింది.రేవంత్ రెడ్డి మధ్య, మిగతా మంత్రుల మధ్య గ్యాప్ ఉందని ప్రచారం జరుగుతుంది. అంతకుముందు కొండ సురేఖ, ఇటీవల కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క.. వంటి మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ వచ్చిందని ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా గులాబీ పార్టీ మీడియా, సోషల్ మీడియా ఈ వ్యవహారాలను విపరీతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇవి ఎంతవరకు వెళ్లాయంటే.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా భట్టి పావులు కదుపుతున్నారనే ప్రచారం దాకా చేరుకున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన నేతలు వినోదం చూస్తుండడంతో.. ఇదంతా నిజమేనని చాలామంది వ్యాఖ్యానిస్తున్నారు.వాస్తవానికి ఇటీవల నైనీ కోల్ వ్యవహారం తెరపైకి వచ్చిన తర్వాత అందరి దృష్టి భట్టివిక్రమార్క మీద కేంద్రీకృతమైంది. దీనికి ప్రధాన కారణం ఆంధ్రజ్యోతి పత్రిక అధిపతి వేమూరి రాధాకృష్ణ రాసిన కొత్త పలుకు. రాధాకృష్ణ ఆ స్థాయిలో రాయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి తోడు భట్టి విక్రమార్కతో కలిసి ఎన్టీవీ చైర్మన్ నరేంద్ర చౌదరి వ్యాపార సాగిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపించాయి. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి వల్ల జరుగుతున్నాయని గులాబీ పార్టీ మీడియా ఆరోపించడం మొదలుపెట్టింది. దీంతో తెరపైకి భట్టి రావాల్సి వచ్చింది. కాకపోతే ఆయన స్వీట్ వార్నింగ్ స్థాయిలో మాట్లాడుకుంటూ వెళ్లిపోయారు. వాస్తవానికి ప్రత్యర్థులు చేస్తున్న విమర్శలు.. మీడియా రాస్తున్న కథనాలు ఘాటుగా ఉంటే.. వాటికి కాంగ్రెస్ నేతలు ఇస్తున్న బదులు మామూలుగా ఉంటున్నది. అందువల్లే జనాలలో, సమాజంలో రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. అయితే వీటిని ఖండించాల్సిన సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు మౌనాన్ని ఆశ్రయించడం అనేక అనుమానాలకు కారణమవుతోంది.ఇటీవల భట్టి మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రికి తనకు మధ్య సానుకూల వాతావరణం ఉంది అన్నట్టుగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిని వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. ముఖ్యమంత్రి కూడా వివిధ వేదికలలో మంత్రులకు అనుకూలంగా మాట్లాడారు. తమ ప్రభుత్వంపై ఏవైనా వ్యతిరేక కథనాలు రాయాలి అనుకుంటే తన వివరణ తీసుకోవాలని ముఖ్యమంత్రి ఇటీవల వ్యాఖ్యానించడం కొసమెరుపు. ఏది ఏమైనప్పటికీ మంత్రులతో రేవంత్ రెడ్డికి గ్యాప్ ఉందని గులాబీ పార్టీ మీడియా, గులాబీ నాయకులు అంటుంటే.. అదంతా ఉట్టి ప్రచారమని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టి పారేస్తున్నారు. కానీ ఈ గ్యాప్ లో మిగతా వారికి కావాల్సిన వినోదం.. అంతకుమించి అనే స్థాయిలో మసాలా లభిస్తోంది.

### సీక్రెట్ కాదు.. అఫిషియల్

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నివాసంలో మంత్రుల భేటీపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. లోక్ భవన్ నుంచి అందరి ముందే తామంతా ఒకే కారులో వెళ్లామని, అలా బహిరంగంగా వెళ్లినప్పుడు అది రహస్య భేటీ ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల భేటీకి రాజకీయ రంగులు పులుముతూ విష ప్రచారం చేయడం సరికాదని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన పార్టీ వ్యూహాలపై చర్చించడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశమని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత అని, దీనిపై చర్చించుకోవడాన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలనలో సమన్వయం కోసమే తాము సమావేశమయ్యామని, క్యాబినెట్ అనేది ఒక యూనిట్ లాంటిదని మంత్రి వివరించారు. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం జరగకుండా చూడటం సీనియర్ మంత్రులుగా తమ బాధ్యత అని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క నివాసంలో జరిగిన చర్చలన్నీ కేవలం ప్రభుత్వం మరియు పార్టీ సమష్టి బాధ్యతలో భాగమేనని, ఇందులో దాపరికాలు ఏమీ లేవని ఆయన తేల్చి చెప్పారు.నిర్మాణాత్మకమైన విమర్శలను తాము ఎప్పుడూ స్వాగతిస్తామని, అయితే కేవలం ఊహాజనిత కథనాలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని శ్రీధర్ బాబు హెచ్చరించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని అడ్డుకోకుండా, ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## అన్నా.. పవన్ కళ్యాణ్ అన్న మాకు న్యాయం చేయండి

కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి బంధువులమని చెప్పి మా ఇంటిని కూల్చేశారు . పవన్ కళ్యాణ్ మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. మా ఇంటిని మాకు అప్పగించే వరకు రోడ్డు మీదే నిరాహార దీక్ష చేస్తాం. వందేళ్లుగా మేము అదే ఇంట్లో ఉంటున్నాం.. రాత్రికి రాత్రే వంద మంది వచ్చి ఇంటిని ధ్వంసం చేశారని ఆరోపించారు. దళితులమని మా ఇంటిని టీడీపీ నేతలు లాక్కోవాలని కూల్చేశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి బంధువులు ద్వారకానాథ్రెడ్డి, శ్యామ్ సుందర్రెడ్డి ఉన్నారు. పవన్ కళ్యాణ్ అన్న.. ఒకసారి మాతో మాట్లాడి మాకు న్యాయం చేయండని అన్నారు.

# జీహెచ్ఎంసీ పరిధిలో కొత్త సేవలు

హైదరాబాద్, జనవరి 28, ఆధార్ కార్డు పొందాలన్నా లేదా ఆధార్‌లో డేట్ ఆఫ్ బర్త్ అప్డేట్ చేసుకోవాలన్నా జనన ధృవీకరణ పత్రం అనేది తప్పనిసరిగా అవసరం. ఇక పాస్‌పోర్ట్ పొందాలన్నా లేదా ఇతర ప్రభుత్వ సేవలకు జనన ధృవీకరణ పత్రం అనేది ఉపయోగపడుతుంది. డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్ పొందాలంటే ఇప్పటివరకు కఠిన నిబంధనలు అమల్లో ఉండేవి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. అధికారులు పరిశీలన చేపట్టి డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్ జారీ చేయడానికి చాలా రోజుల సమయం పట్టేంది.
ఇప్పుడు ఈ సర్టిఫికేట్ల జారీ మరింత వేగవంతం కానుంది. ప్రజలు సులువుగా వీటిని పొందేలా కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. తెలుత జీహెచ్ఎంసీ పరిధిలో దీనిని తీసుకొచ్చారు.నగరవాసులు డేట్ ఆఫ్ బర్త్, డెత్ సర్టిఫికేట్లు సులభంగా పొందేలా జీహెచ్ఎంసీ కొత్త అప్లికేషన్ తీసుకొచ్చింది. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహాయంతో నూతన సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టింది. తాజాగా ఈ అప్లికేషన్‌ను జీహెచ్ఎంసీ పరిధిలో లాంచ్ చేశారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా నగరంలోని అన్ని ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లను అనుసంధానం చేశారు. దీంతో ఏదైనా ప్రాంతంలో జననం లేదా మరణం జరిగినా వెంటనే సంబంధిత వార్డు పరిధిలో ఆటోమేటిక్‌గా నమోదు అవుతుంది. జననం లేదా మరణం జరిగిన 21 రోజుల్లో ఆస్పత్రులు లేదా కుటుంబసభ్యులు వివరాలను నమోదు చేయాలి. గతంలో ఆస్పత్రుల నుంచి నేరుగా అధికారులు సమాచారం అందగడం వల్ల ప్రక్రియ ఆలస్యమయ్యేది. కానీ ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా వివరాలను నమోదయ్యే ప్రక్రియ ప్రవేశపెట్టారు. ఈ కొత్త అప్లికేషన్ ద్వారా వివరాలు వెంటనే నమోదు కావడం వల్ల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుంది. దీంతో మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలు సులువుగా డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్లను పొందవచ్చన్నమాట. ఇక పేరు, అడ్రస్ మార్పులు కూడా ఈ సాఫ్ట్‌వేర్ వల్ల సులభతరం కానున్నాయి. హైదరాబాద్ ప్రజలందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా 20 మున్సిపాలిటీలు వచ్చాయి. దీంతో వార్డు సంఖ్య కూడా పెరిగింది. గతంలో 150 వార్డులు ఉండగా.. ఇప్పుడు 300కి పెరిగాయి. దీంతో పాత విధానం ద్వారా సర్టిఫికేట్లను జారీ చేయడం కష్టతరంగా మారింది. దీంతో ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చిందని చెప్పవచ్చు.

# ప్రైవేట్ సహకారంతో రిజిస్ట్రార్ కార్యాలయాలకు మహర్దశ

హైదరాబాద్, జనవరి 28, తెలంగాణలో రెవెన్యూ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి, అత్యాధునిక సౌకర్యాలతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లకు మినీ మ్యారేజ్ హాల్, గర్భిణీలకు ఫీడింగ్ రూమ్స్, పిల్లలకు క్రెచ్ వంటి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోనూ ఇలాంటి భవనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో స్వార్థపూరిత నిర్ణయాల వల్ల చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంస్కరిస్తున్నామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ప్రైవేటు నిర్మాణ సంస్థల సహకారంతో వీటిని అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నామన్నారు. సుమారు 3 నుంచి 5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే ఈ కార్యాలయాల్లో కేవలం రిజిస్ట్రేషన్లే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అనేక ప్రత్యేక వసతులను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ సమీకృత భవనాల్లో కేవలం ఆఫీసులే కాకుండా సామాజిక అవసరాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు పొంగులేటి వివరించారు. వివాహ రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 'మినీ మ్యారేజ్ హాల్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతల కోసం ఫీడింగ్ రూమ్స్, చిన్న పిల్లల కోసం క్రెచ్ సదుపాయం, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం, విశాలమైన వెయిటింగ్ ఏరియాలు. ఈ భవనాల నిర్మాణంతో పాటు పదేళ్ల నిర్వహణ బాధ్యతను కూడా సంబంధిత నిర్మాణ సంస్థలే చూసుకుంటాయని మంత్రి స్పష్టం చేశారు.రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో కూడా ఇలాంటి ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే తాలిమ్‌లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని.. జూన్ 2 నాటికి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బుధవారం పటాన్‌చెరు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కన్‌స్ట్రక్షన్ నిర్మించే భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఇప్పటికే తీసుకొచ్చిన స్లాట్ బుకింగ్, ఈ-ఆధార్ సంతకం వంటి సౌకర్యాలు ప్రజల సమయాన్ని ఆదా చేస్తున్నాయని, ఈ సంస్కరణలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తాయని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు

## ప్రైవేట్ సహకారంతో రిజిస్ట్రార్ కార్యాలయాలకు మహర్దశ

హైదరాబాద్, జనవరి 28, తెలంగాణలో రెవెన్యూ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించి, అత్యాధునిక సౌకర్యాలతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. వివాహ రిజిస్ట్రేషన్లకు మినీ మ్యారేజ్ హాల్, గర్భిణీలకు ఫీడింగ్ రూమ్స్, పిల్లలకు క్రెచ్ వంటి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. జిల్లా కేంద్రాల్లోనూ ఇలాంటి భవనాలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి.తెలంగాణ ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లలో స్వార్థపూరిత నిర్ణయాల వల్ల చిన్నాభిన్నమైన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సంస్కరిస్తున్నామని వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్లుగా విభజించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ప్రైవేటు నిర్మాణ సంస్థల సహకారంతో వీటిని అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నామన్నారు. సుమారు 3 నుంచి 5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే ఈ కార్యాలయాల్లో కేవలం రిజిస్ట్రేషన్లే కాకుండా, ప్రజల సౌకర్యార్థం అనేక ప్రత్యేక వసతులను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ సమీకృత భవనాల్లో కేవలం ఆఫీసులే కాకుండా సామాజిక అవసరాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు పొంగులేటి వివరించారు. వివాహ రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి కోసం ప్రత్యేకంగా 'మినీ మ్యారేజ్ హాల్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భిణీలు, బాలింతల కోసం ఫీడింగ్ రూమ్స్, చిన్న పిల్లల కోసం క్రెచ్ సదుపాయం, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం, విశాలమైన వెయిటింగ్ ఏరియాలు. ఈ భవనాల నిర్మాణంతో పాటు పదేళ్ల నిర్వహణ బాధ్యతను కూడా సంబంధిత నిర్మాణ సంస్థలే చూసుకుంటాయని మంత్రి స్పష్టం చేశారు.రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో కూడా ఇలాంటి ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇప్పటికే తాలిమ్‌లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయని.. జూన్ 2 నాటికి వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బుధవారం పటాన్‌చెరు-శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కన్‌స్ట్రక్షన్ నిర్మించే భవనానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో ఇప్పటికే తీసుకొచ్చిన స్లాట్ బుకింగ్, ఈ-ఆధార్ సంతకం వంటి సౌకర్యాలు ప్రజల సమయాన్ని ఆదా చేస్తున్నాయని, ఈ సంస్కరణలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తాయని పొంగులేటి ధీమా వ్యక్తం చేశారు

# పట్టు కోసం గులాబీ ఎత్తులు

ఆదిలాబాద్, జనవరి 28 'పోగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలన్నట్లు' గులాబీపార్టీ పుర ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంది. చేజారిన పురపాలన పగ్గాలను తిరిగి సాధించుకోవ డం కోసం మాస్టర్ ప్లాన్‌తో ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ రంగంలోకి దూకుతుంది. మున్సిపాలి టీలోని 34 వార్డుల్లో బలమైన, ప్రజల్లో ప్రభావితం చేసే యువకులను అభ్యర్థులుగా పోటీ లోకి దింపనున్నట్లు సమాచారం. 2023 శాసనసభ ఎన్నికల్లో పరాభవానికి గురైన బీఆర్ఎస్ స్థానిక ఎన్నికలను పూర్వవైభవం తెచ్చుకోవడానికి ప్రతిష్ఠాత్మకంగా భావి స్తున్నదని విశ్లేషకులు అంటున్నారు. స్థానిక ఎన్నికలు సర్పంచ్, వార్డ్ మెంబర్ల ఎన్నికల అంకంతో స్థానిక పోరు మొదలైంది. దాని కొనసాగింపుగా.. మరో స్థానిక ఎన్నికలు రానే వచ్చాయి. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ సాధించిన ఫలితాలు, అధికార పార్టీకి ఇచ్చిన గట్టిపోటీ రాజకీయ భవిష్యత్తుకు ఆశాజనకంగా గులాబీ శ్రేణులు భావిస్తున్నారు. మున్సి పల్ ఎన్నికల్లో మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అందుకోసం వ్యూహా ప్రతి వ్యూహాల్లేనూ.. బీఆర్ఎస్ బిజీగా ఉంది. బలమైన గెలుపు గుర్రాలు అందుకు ప్రధాన ఆయుధాలుగా ఎంచుకుంటున్నది.కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ పనితీరు పట్ల సహజంగానే కొంత అసంతృప్తులు, అసమ్మతులు, విమర్శలను మూటకట్టుకున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లోనే అభిప్రాయాలున్నాయి. స్థానికంగా ఎమ్మెల్యే ఉండకపోవడం, అతని పీఏల పనితీరుకు తోడు కాంగ్రెస్‌లోని సీనియర్లను పట్టించుకోవడం లేదని అసంతృప్తులు ఆయనను విమర్శలకు గురిచేశాయి. ఈ గ్యాప్‌ను కూడా ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా పూర్తి స్థాయిలో వినియోగించుకొని ఎన్నికల్లో పై చేయి సాధించడానికి ప్రయత్నిస్తోంది. అయితే అది అంత సులువుగా జరిగే పని కాద ని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇంతకాలంగా బీఆర్ఎస్ ప్రేక్షక పాత్రలో ఉండ టం కూడా కొంత మైనస్‌గా ఆ పార్టీకి లేకపోలేదు.
మారిన రిజర్వేషన్ల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాలిటీలో కొత్త అభ్యర్థులే అన్ని పార్టీలకు దిక్కయ్యారు. ప్రధాన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జనరంజకమైన, సమర్థవంతమైన అభ్యర్థుల వేటలో ఉన్నాయి. కొన్ని వార్డుల్లో అభ్యర్థుల కొరత కూడా ఆరు పార్టీలకు ఇబ్బందికరంగా పరిణమించింది. మున్సిపల్ ఎన్నిక ల్లో నువ్వా నేనా అనే రీతిలో తలపడే పరిస్థితి ఆ రెండు పార్టీల మధ్యనే కనిపిస్తోంది. ఎలాం టి పరిస్థితులు ఎదురైనా గట్టి పోటీ ఇచ్చి, మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని పురపాలన పగ్గాలను తిరిగి చేపట్టాలన్నదే బీఆర్ఎస్ ప్రధా న టార్గెట్‌గా కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఈ దిశగా అభ్యర్థుల జాబితాను ఇప్పటికే రెడీ చేసుకున్నట్లు తెలుస్తుంది.అధికార పార్టీపై స్థానికంగా తలెత్తిన వ్యతిరేకత, ఎమ్మెల్యే గడ్డం వినోద్ రాజకీయ, వ్యవహారిక బలహీనతలు మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పై ప్రభావం చూపే పరిస్థితి కనిపిస్తోంది. ఈ అసంతృప్తి బీఆర్ఎస్‌కు ఏ మేరకు లాభిస్తాయో? బీఆర్ఎస్ పట్ల ప్రజల ఆదరణ ఈ ఎన్నికల్లో ఎన్ని స్థానాల్లో నిలబెడుతుందోనన్నది ఆసక్తిగా మారింది. ఒకటి మాత్రం నిజం. ఈ ఎన్నికలు అటు ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఇటు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు రాజకీయంగా జీవన్మరణమని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఫిబ్రవరి 26న రష్మిక, విజయ్ మ్యారేజ్



హైదరాబాద్, జనవరి 28, టాలీవుడ్ లో అందరికీ తెలిసిన ఓపెన్ సీక్రెట్ విజయ్ దేవరకొండ, రష్మిక లు ప్రేమించుకుంటున్నారు, త్వరలోనే ఈ జంట పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అని. గత మూడు నాలుగేళ్లుగా ఈ వార్త వినిపిస్తూనే ఉంది. విజయ్ దేవరకొండ మొదట్లో ఫేక్ న్యూస్ అని కొట్టి పారేసేవాడు. కానీ ఇప్పుడు అసలు స్పందించడం లేదు. ఇక రష్మిక అయితే రీసెంట్ గా జరిగిన ఒక ఇంటర్వ్యూ లో ఈ విషయం పై సమయం వచ్చినప్పుడు నేనే మాట్లాడుతాను అని చెప్పుకొచ్చింది. అంటే ఆ వార్త నిజమే అని అనధికారికంగా రష్మిక ఒప్పుకున్నట్టే. ఈ జంటకు గత ఏడాది నిశ్చితార్థం కూడా జరిగిపోయింది. ఫిబ్రవరి నెలలో పెళ్లి ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల్లో గట్టిగా వినిపించిన వార్త. కానీ ఇప్పుడు ఆ వార్త నూటికి నూరు శాతం నిజమే అని తెలుస్తోంది.వచ్చే నెల 26న , అనగా ఫిబ్రవరి 26న ఈ క్రేజీ జంట మూడు ముళ్ల బంధం తో శాశ్వతంగా ఒక్కటి కాబోతున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు మొత్తం పూర్తి అయ్యిందట. త్వరలోనే ఈ జంట ఈ విషయాన్నీ అధికారికంగా అభిమానులకు ప్రకటించే అవకాశం ఉంది. ఈ వివాహాన్ని ఉదయ్ పూర్ లో జరిపించనున్నారు అట. నాగాబాబు కూతురు నిహారిక కొణిదెల పెళ్లి ఉదయ్ పూర్ లోని ఒక ప్యాలెస్ లో ఎంత గ్రాండ్ గా జరిగిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అదే ప్యాలెస్ లో ఈ క్రేజీ జంట వివాహం కూడా జరగబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ పెళ్ళికి టాలీవుడ్ కి చెందిన ప్రముఖులు తక్కువగానే హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇరు కుటుంబ సభ్యులు, అదే విధంగా ఇద్దరికీ ఎంతో సన్నిహితంగా ఉన్న వాళ్ళు మాత్రమే ఈ వివాహ మహోత్సవానికి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి.గీత గోవిందం చిత్రం తో వీళ్లిద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఆ సినిమా పెద్ద హిట్ కూడా అయ్యింది. అప్పట్లో ఏర్పడిన స్నేహం, 'డియర్ కామ్రేడ్' చిత్రం తో ప్రేమగా మారింది. ఇక ఆ తర్వాత కొన్నేళ్ల నుండి ఒకే ఇంట్లో ఉంటూ డేటింగ్ చేస్తున్న ఈ చిత్రం, రీసెంట్ గా కలిసి 'రణబలి' చిత్రం లో హీరో హీరోయిన్లు గా నటిస్తున్నారు. నిన్న ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్ వీడియో కూడా విడుదలై అద్భుతమైన రెస్పాన్స్ ని సొంతం చేసుకుంది. వచ్చే నెలతో ఈ సినిమాలోని రష్మిక పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి అవుతుందట. అందుకే పెళ్ళికి సిద్ధమయినట్టు తెలుస్తోంది. మరి పెళ్లి తర్వాత రష్మిక సినిమాలు చేస్తుందా , లేదా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్.

# 350 కోట్లను దాటేసిన 'మన శంకరవరప్రసాద్ గారు




హైదరాబాద్, జనవరి 28, మెగాస్టార్ చిరంజీవి హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మన శంకరవరప్రసాద్ గారు' మూడవ వారంలో కూడా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ఈ చిత్రం ఇప్పుడు బుక్‌మైషోలో, ప్రపంచవ్యాప్త వసూళ్లలో సంచలనాత్మక మైలురాళ్లను సాధించింది.మన శంకరవరప్రసాద్ గారు బుక్‌మైషోలో ఆల్‌టైమ్ నంబర్ 1 రీజినల్ ఫిల్మ్ గా నిలిచింది, 15వ రోజుకి 3.6 మిలియన్ టికెట్లు అమ్ముడై, ఇప్పటివరకు రికార్డు కలిగిన సంక్రాంతికి వస్తున్నాం (3.5 మిలియన్)ను అధిగమించింది. ఈ ఘనతను సాధించిన ఫాస్టెస్ట్ రీజినల్ ఫిల్మ్ రికార్డ్ క్రియేట్ చేసింది.ప్రపంచవ్యాప్తంగా మన శంకరవరప్రసాద్ గారు కేవలం 15 రోజుల్లో ?358 కోట్లకు పైగా వసూలు చేసి ఆల్-టైమ్ రీజినల్ ఇండస్ట్రీ ఆల్‌టైమ్ బ్లాక్‌బస్టర్ గా నిలిచింది. ఉత్తర అమెరికాలో, ఈ చిత్రం $3.5 మిలియన్ల మార్కును దాటే దిశగా దూసుకుపోతోంది. మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కెరీర్‌లోనే హైయెస్ట్ రికార్డ్స్ నమోదు అవుతున్నాయి. ఇప్పటికే వీరిద్దరికీ ఇదే బిగ్గెస్ట్ గ్లోబల్ ఎర్నర్ గా నిలిచింది.మన శంకరవరప్రసాద్ గారు ఆల్-టైమ్ రీజినల్ ఇండస్ట్రీ బ్లాక్‌బస్టర్‌తో మెగాస్టార్ చిరంజీవి తన బాక్సాఫీస్ స్టామినా ఏమిటో మరోసారి నిరూపించారు.ఈ చిత్రం అనేక చారిత్రాత్మక మైలురాళ్లను సాధించింది:
నార్త్ అమెరికాలో చిరంజీవి & అనిల్ రావిపూడి కెరీర్‌లో ఆల్‌టైమ్ హైయెస్ట్ ప్రీమియర్ గ్రాసర్.
తెలుగు రాష్ట్రాల్లో డే 5, డే 7, డే 14 నాటికి ఇండస్ట్రీ హైయెస్ట్ గ్రాసింగ్ రికార్డ్స్
కేవలం 6 రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ సాధించి, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు భారీ లాభాలు
అనిల్ రావిపూడికి ఇది వరుసగా రెండో రీజినల్ ఇండస్ట్రీ హిట్, మొత్తం మీద 9వ కంటిన్యూస్ బ్లాక్‌బస్టర్.షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ఈ చిత్రాన్ని అత్యున్నతంగా నిర్మించారు.ప్రస్తుతం కొనసాగుతున్న స్ట్రాంగ్ మోమెంటంతో మన శంకరవరప్రసాద్ గారుథియేట్రికల్ రన్ ముగిసే సరికి ?400 కోట్ల మార్క్‌ను దాటడం ఖాయం.

# పార్టీలు హైడ్రామా.. అభ్యర్థుల్లో టెన్షన్

ఆదిలాబాద్, జనవరి 28, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మున్సిపల్ ఎన్నికల గంట మోగించింది. ఎన్నికల కోడ్ అమలు చేయడమేకుండా ఎన్నికల షెడ్యూల్ అధికారికంగా ప్రకటించింది. ఎన్నికల ప్రక్రియ బుధ వారంతో ప్రారంభమై వచ్చేనెల 13న ఎన్నికల ఫలితాలతో ముగిసే విధంగా షెడ్యూలు ఖరారైంది. దీంతో జిల్లాలో మున్సిపల్ ఎన్నికల హడావుడి ప్రారంభం అయింది .నిర్మల్ జిల్లా లో నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీ లు ఉండగా నిర్మల్ జనరల్ మహిళకు ఖానాపూర్ భైంసా మున్సిపాలిటీలను జనరల్ కు కేటాయించారు. నిర్మల్ మున్సిపాలిటీలో మొ త్తం 42 వార్డులు, భైంసాలో 26 ఖానాపూర్ లో 12 వార్డులు ఉండగా ఇప్పటికే ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ స్థానాలను అధికారికంగా ప్రకటించారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 1,69,285 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నిర్మల్‌లో 42 వార్డులు, భైంసాలో 26, ఖానాపూర్‌లో 12 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ పార్టీలో హైడ్రామా నెలకొనగా పోటీ చేసే అభ్యర్థులు టెన్షన్ పరమమైంది. మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి భారత రాష్ట్ర సమితి ఎంఐఎం ప్రధాన పార్టీలతో పాటు ఆమ్ ఆద్మీ కమ్యూనిస్టులు జనసేన తదితర పార్టీలు ఎన్నికల బరిలో తమ అభ్యర్థులను నిలబెట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా మార్గుండా యోగిత పేరును అధికారికంగా ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ నుంచి దాదావు అప్పల గణేష్ చక్రవర్తి పేరు ఖరారైంది. ఇక సెట్టింగ్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నిర్మల్‌లో బిజెపి అభ్యర్థిత్వంపై ఇంకా స్పష్టత ఇవ్వలేదు.ఖానాపూర్, భైంసా మున్సిపాలిటీలో అక్కడ సెట్టింగ్ ఎమ్మెల్యేలు రామారావు పటేల్, బొజ్జు పటేల్ మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకునేందుకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టారు. కాంగ్రెస్ బిజెపిలో ఆశావాదులు ఎక్కువగా ఉండటంతో ఒక్కొక్క వార్డు నుంచి నలుగురు పోటీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు అయితే నామినేషన్ల ప్రక్రి య బుధవారం నుండి ప్రారంభ కాలు నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికపై పార్టీలో ప్రతిష్ఠ నెలకొంది. ఇప్పటికే ఆయా వార్డుల్లో తమకి టికెట్లు వస్తాయన్న ధీమాతో పార్టీ అభ్యర్థులు ప్రచారం కూడా చేపడుతున్నారు. అయితే ఇందులో ఎవరికి బీఫామ్ వస్తే వారే ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగనున్నారు. నామినేషన్ల ప్రక్రియ మూడు రోజుల్లో మిగిలి ఉన్న నేపథ్యంలో పార్టీ ఫిరాయింపుల అంశం పార్టీలకు కీలకంగా మారే అవకాశం ఉంది.
రాష్ట్ర ఎన్నికలకు సంఘం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూలు ప్రకటించడంతో నామినేషన్ల స్వీకరిస్తున్నారు. ఈనెల 20 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ, 31 31న పరిశీలన చేపట్టనున్నారు. 1న తప్పుడు నామినేషన్ల రిజెక్ట్ చేయనున్నారు. వచ్చేనెల 2న అప్పీల్ అవకాశం అవకాశం కల్పించారు. 3 న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం పోటీచేసే అభ్యర్థుల జాబితా విడుదల చేయనున్నారు. 11న కౌం టింగ్ నిర్వహించి 13న ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతం గా నిర్వహించుకునేందుకు అన్ని శాఖ ల సమన్వయంతో జిల్లా అధికారులు చర్య లు ప్రారంభించారు.

# మహారాష్ట్ర నుంచి యాదాద్రికి పులి జర్నీ

నల్గోండ, జనవరి 28, మహారాష్ట్ర సరిహద్దుల నుంచి బయలుదేరిన ఓ మగ పులి.. తెలంగాణలోని 19 జిల్లాల మీదుగా 375 కిలోమీటర్లు ప్రయాణించి యాదాద్రి జిల్లాకు చేరుకుంది. గత 50 ఏళ్లలో ఈ ప్రాంతంలో పులి ఆనవాళ్లు కనిపించడం ఇదే తొలిసారి. అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.మహారాష్ట్ర సరిహద్దుల నుంచి బయలుదేరిన ఒక మగ పులి.. తెలంగాణ అడవుల గుండా సుమారు 375 కిలోమీటర్ల సుదీర్ఘ ప్రయాణం చేస్తూ ప్రస్తుతం యాదాద్రి జిల్లాకు చేరుకుంది. తిప్పేశ్వర్ వన్యప్రాణి అభయారణ్యం నుంచి ప్రారంభమైన ఈ పులి ప్రయాణం.. గత రెండు నెలలుగా రాష్ట్రంలోని సుమారు 19 జిల్లాల మీదుగా సాగుతూ ఇప్పుడు యాదాద్రి భువనగిరి జిల్లాలో అడుగుపెట్టింది. రాజధాని హైదరాబాద్‌కు కేవలం 60 కిలోమీటర్లు, ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టకు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న దత్తాయిపల్లి రిజర్వ్ ఫారెస్ట్‌లో పులి పాదముద్రలు కనిపించడంతో అటవీ శాఖ యంత్రాంగం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గడిచిన 50 ఏళ్ల కాలంలో ఈ ప్రాంతంలో పులి ఆనవాళు కనిపించడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం.

వన్యప్రాణి నిపుణుల విశ్లేషణ ప్రకారం.. మగ పులులు సాధారణంగా తమకంటూ ఒక ప్రత్యేకమైన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడానికి లేదా ఆడ తోడు కోసం ఇలాంటి సుదీర్ఘ ప్రయాణాలు చేస్తుంటాయి. అందుకోసమే మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ నుంచి పెన్‌గంగా నదిని దాటి ఆదిలాబాద్‌లోని బోథ్ మండలంలోకి ప్రవేశించిన ఈ పులి.. అక్కడి నుంచి నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల గుండా ప్రయాణించింది. ఒకానొక దశలో పులి తిరిగి మహారాష్ట్రకు వెళ్ళిపోయిందని అధికారులు భావించినప్పటికీ.. అది అనూహ్యంగా రూట్ మార్చుకుని దట్టమైన పొదలు, వాగుల గుండా యాదాద్రి జిల్లాకు చేరుకుంది. సాధారణంగా ఇలాంటి ప్రయాణాల్లో పులులు పగటిపూట విశ్రాంతి తీసుకుంటూ.. రాత్రి వేళల్లోనే సగటున 18 నుంచి 20 కిలోమీటర్లు నడుస్తుంటాయి.పులి సంచారంపై సమాచారం అందిన వెంటనే పీసీసీఎఫ్ నుంచి క్షేత్రస్థాయి సెక్షన్ ఆఫీసర్ల వరకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దత్తాయిపల్లి, గంధమల్ల, కోనాపూర్, ఇబ్రహీంపూర్ వంటి సమీప గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా రైతులు పొలాలకు వెళ్లేటప్పుడు సమూహాలుగా వెళ్లాలని.. పశువులను అడవికి సమీపంలో కట్టేయకూడదని సూచించారు. ఈ పులి తన ప్రయాణ మార్గంలో ఇప్పటికే సుమారు 5 నుంచి 10 పశువులను వేటాడి ఉండవచ్చని పాదముద్రలు, మల విసర్జితాల ఆధారంగా అంచనా వేస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. అధికారులు ఎన్ని కెమెరా ట్రాప్‌లు, బోనులు ఏర్పాటు చేసినా ఈ పులి ఇప్పటివరకు వాటికి చిక్కకుండా తన ఉనికిని చాటుతోంది.

తెలంగాణలో ఇటీవల కాలంలో పులుల సంఖ్య, సంచారం గణనీయంగా పెరగడం సానుకూల పరిణామంగా కనిపిస్తోంది. ప్రస్తుతం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో సుమారు 37 పులులు ఉండగా.. కవ్వాల్ రిజర్వ్‌లో 6 నుంచి 8 వరకు ఉన్నట్లు సమాచారం. వీటితో పాటు పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి పులులు రాకపోకలు సాగిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఒక పులి 8 నెలలుగా, మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేటలో మరో పులి 6 నెలలుగా స్థిర నివాసం ఏర్పరుచుకోవడం రాష్ట్ర అటవీ సంపదకు నిదర్శనం. పులుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు అటవీ శాఖ ప్రతి డివిజన్‌కు 10 నుంచి 15 కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచింది.

# నేడు భారతీయ వార్తాపత్రిక దినోత్సవం

### -సమాచారం అందించడమే కాదు, సమాజానికి మార్గనిర్దేశం చేయడమే వార్తాపత్రికల ముఖ్య లక్ష్యం

### -యువ తరాలను ప్రేరేపించడంలో వార్తాపత్రికలదే కీలకపాత్ర




సమాచారం అందించడమే కాదు, సమాజానికి మార్గనిర్దేశం చేయడమే వార్తాపత్రికల ముఖ్య లక్ష్యం..భారతీయ వార్తాపత్రిక దినోత్సవం(ఇండియన్ న్యూస్ పేపర్ డే)ను ప్రతి సంవత్సరం జనవరి 29న జరుపుకుంటారు. భారతీయ వార్తాపత్రికలను వాటి ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి ఈ రోజు గుర్తించబడింది. జనవరి 29, 1780 న, మొదటి భారతీయ వార్తాపత్రిక ప్రచురించబడింది. మొదటి వారపు ప్రచురణను "హికీస్ బెంగాల్ గెజిట్" అని పిలుస్తారు, దీనిని "కలకత్తా జనరల్ అడ్వర్టైజర్" అని కూడా పిలుస్తారు.అత్యంత ఖరీదైనది కాని ఉపయోగకరమైన సమాచారాన్ని అందించే ఏకైక కమ్యూనికేషన్ రూపం ప్రింట్. ఆసియాలో ముద్రించిన మొదటి వార్తాపత్రిక హికీస్ బెంగాల్ గెజిట్. ఇది జనవరి 29, 1780న అప్పటి దేశ రాజధాని కోల్‌కతాలో ప్రచురించబడింది. ఆసియాలో ముద్రించిన మొదటి వార్తాపత్రిక హికీస్ బెంగాల్ గెజిట్. ఇది జనవరి 29, 1780న అప్పటి దేశ రాజధాని కోల్‌కతాలో ప్రచురించబడింది. వార్తాపత్రికలు ఉద్దేశించిన ప్రేక్షకులకు చేరుకోవడానికి రోజులు పట్టే సమయంలో విషయాలు పని చేసే విధానాన్ని మార్చాయి. అయితే వార్తాపత్రికలు తమ ప్రభుత్వానికి చేసే హాని గురించి బ్రిటిష్ వారికి తెలుసు కాబట్టి, వారు 1782లో వాటిని ప్రచురించడం నిలిపివేయాలని నిర్ణయించుకున్నారు. హికీ యొక్క బెంగాల్ గెజిట్‌లోని రచన చాలా వ్యంగ్యంగా మరియు ఆలోచనాత్మకంగా ఉంది.వార్తాపత్రిక పేదల హక్కులు మరియు నిషిద్ధ విషయాలు మరియు ప్రోటో-క్లాస్ స్పృహ గురించి చర్చించేటప్పుడు ప్రాతినిధ్యంతో పన్ను విధించే హక్కు కోసం వాదించింది.ఇది ప్రజలకు ఏది ఉపయోగపడుతుందో మరియు ఏది కాదో అంచనా వేయడానికి పరిశోధన ద్వారా మద్దతునిచ్చే చిత్రాలను మరియు ఆకట్టుకునే కథనాలను ప్రజలకు అందించింది. వార్తాపత్రికలు ప్రతిరోజూ కొత్త కథనాలతో దూసుకుపోతున్నాయి, ఇవి పిల్లలకు కొత్త పదాలను పరిచయం చేయగలవు, వారి పదజాలాన్ని విస్తరించడానికి మరియు వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి వీలు కల్పిస్తాయి. వార్తాపత్రికలు కొత్త పదాలను నేర్చుకోవడంలో మీకు సహాయపడతాయి.వార్తాపత్రికల ద్వారా పఠన నైపుణ్యాలు మెరుగుపడతాయి. పిల్లలను ప్రతిరోజూ వార్తాపత్రికలకు బహిర్గతం చేయడం ద్వారా వారి పఠనం మరియు గ్రహణ నైపుణ్యాలను మెరుగుపరచవచ్చు.వార్తాపత్రికలు విశ్లేషణాత్మక ఆలోచనను ప్రోత్సహిస్తాయి.వార్తాపత్రికలలో ఆలోచనలు మరియు ప్రస్తుత సంఘటనలు జీవం పోస్తాయి. ప్రపంచంలోని ప్రస్తుత సంఘటనల గురించి వార్తాపత్రిక కథనాలను చదవడం ద్వారా చర్చలు ప్రారంభమవుతాయి.వార్తాపత్రికలు ప్రపంచంపై అవగాహన పెంచుతాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వ్యక్తిగతీకరించిన న్యూస్‌ఫీడ్‌లు యువత తమ సొంత కమ్యూనిటీలు మరియు ఆసక్తులకు వెలుపల ఉన్న ప్రపంచాన్ని గుర్తించడం మరియు అర్థం చేసుకోవడం సవాలుగా మారుస్తాయి.వార్తాపత్రికలు పౌర నిశ్చితార్థాన్ని ప్రోత్సహిస్తాయి. వార్తాపత్రికలు లేకుండా, యువకులు తమ సొంత పరిసరాల్లో ఉన్న సామాజిక సమస్యల గురించి లేదా దేశం మరియు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను ప్రభావితం చేసే సామాజిక సమస్యల గురించి ఎప్పటికీ నేర్చుకోలేరు.వార్తాపత్రికలు చదవడం వినోదాన్ని పంచుతుంది. వార్తాపత్రికలు కంప్యూటర్‌లు, టాబ్లెట్‌లు మరియు స్మార్ట్‌ఫోన్‌ల నుండి స్వాగత విరామాన్ని అందిస్తాయి మరియు పిల్లలు పేజీలను తిప్పడం మరియు వారి చేతుల్లో కొంత సిరా పొందడం ఆనందించవచ్చు.జనవరి 29న జరిగే భారతీయ వార్తాపత్రిక దినోత్సవం ప్రింట్ మీడియా రంగాన్ని గౌరవించటానికి ఒక ముఖ్యమైన సందర్భం, ఇది అపోహలను తొలగించడంలో మరియు సానుకూల సామాజిక మార్పులు చేయడానికి యువ తరాలను ప్రేరేపించడంలో కీలకపాత్ర పోషించింది.

# మేడారం జాతరకు వెళ్తున్న భక్తుల ట్రాక్టర్ బోల్తా..

## తల్లికూతుళ్లు మృతి



జయశంకర్ భూపాలపల్లి మేడారం జాతరకు వెళుతున్న భక్తుల ట్రాక్టర్ బోల్తా పడింది. ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఎనిమదిమందికి గాయాలు అయ్యాయి. కాగజ్ నగర్‌కు చెందిన సుమారు 20 మంది భక్తులు ట్రాక్టర్లో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు బయలుదేరారు. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కేశవపూర్ శివారులో అదుపుతప్పిన ట్రాక్టర్ బోల్తా పడింది. తల్లికూతుళ్లు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.

# మేడారం జాతరలో ఆల్ట్రా పెయింట్స్ త్రాగునీటి పంపిణి ఉచిత సేవ




తెలంగాణ కుంభ మేళా గా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తుల కోసం ఆల్ట్రా పెయింట్స్, సత్యనారాయణ సిమెంట్ మర్చేంట్ ములుగు ఆధ్వర్యంలో ఉచిత త్రాగునీరు మినరల్ వాటర్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తుండటంతో, తాగునీటి కొరత తలెత్తకుండా ఈ సేవలు ఎంతో ఉపకరిస్తున్నాయి.ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఈ వాటర్ స్టాల్ వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో నీటిని స్వీకరిస్తున్నారు.వేడి వాతావరణంలో దాహార్తిని తీర్చేలా చల్లని మినరల్ వాటర్ అందించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవలు అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. భక్తుల సేవే లక్ష్యంగా ఆల్ట్రా పెయింట్స్ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం జాతర వాతావరణానికి మరింత అర్థవంతంగా మారిందని భక్తులు తెలిపారు.ఉమ్మడి వరంగల్ జిల్లా సేల్స్ మేనేజర్ జోగి రెడ్డి,నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్లను సందర్శించిన ఎసిపి గోదావరిఖని ఎం. రమేష్




గోదావరిఖని : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు నామినేషన్ కేంద్రాలను గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్, ఎన్నికల సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యలు, శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 100 మీటర్స్ దూరం లోనే అందరి ఆపివేయాలని, నామినేషన్ సెంటర్ లోకి అభ్యర్థి తో పాటు ఇద్దరు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

# పాటల పూదోట వేటూరి సుందరరామ్మూర్తి

## -నేడు ఆయన జయంతి



వేటూరి గా పిలవబడే వేటూరి సుందరరామ్మూర్తి 1936 న జనవరి 29 న కృష్ణా జిల్లా, మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లిలో జన్మించాడు.. మద్రాసులోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్, బెజవాడలో డిగ్రీ పూర్తిచేశారు. ఆంధ్ర ప్రభ పత్రిక ఉప సంపాదకుడిగా 1956 నుంచి పదహారేళ్ళపాటు పాత్రికేయ వృత్తిలో ఉన్నారు. సుప్రసిద్ధ తెలుగు సినీ గీత రచయిత గా మరేముందు వేటూరి దైతా గోపాలం ఆ తర్వాత మల్లాది వద్ద శిష్యరికం చేశారు. తొలినాళ్ళలో పాత్రికేయునిగా పనిచేసిన వేటూరి కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఓ సీత కథ ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు. తర్వాత కొన్ని వేల పాటలను రాశారు. వేటూరి సుందరరామ్మూర్తి 8 నంది అవార్డులతో పాటు మొత్తం 14 అవార్డులు, ఒక జాతీయ పురస్కారం అందుకున్నారు. వేటూరి చాలా రకాల పాటలను రాసారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటిలోనూ తన ప్రతిభను నిరూపించుకున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. శ్రీశ్రీ తర్వాత తెలుగు సినిమా పాటకి జాతీయ ఉత్తమ సినిమా పాటల రచయిత పురస్కారాన్ని అందించారు. ఆయన మాతృదేవోభవ సినిమాకి రాసిన రాలిపోయే పువ్వా నీకు రాగాలెందుకే... అనే పాటకి 1994వ సంవత్సరానికి గాను ఈ పురస్కారం వచ్చింది. ఇది తెలుగు పాటకు రెండవ జాతీయ పురస్కారం. అయితే కేంద్ర ప్రభుతం తెలుగు భాషకు ప్రాచీన భాషా హోదా ఇవ్వనందుకు నిరసనగా తన పాటకు వచ్చిన జాతీయ పురస్కారాన్ని తిరిగి ఇచ్చి వేసిన మాతృ భాషాభిమానం ఈయన వ్యక్తిత్వ శైలికి ఒక మచ్చు తునక. తెలుగు పాటకు శ్రీశ్రీ తర్వాత జాతీయ ఖ్యాతిని ఆర్జించి పెట్టింది వేటూరియే. ఆయన ఆఖరి సినిమా బద్రీనాథ్ లో ఓంకారేశ్వరి అనే పాటను అందించారు. 75 సంవత్సరాల వయస్సులో మే 22, 2010 న హైదరాబాదులో గుండెపోటుతో మరణించారు.

### 18 వ సారి రక్తదానం చేసిన పాత సంతోష్.అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేసిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు.

### మానవతా దృక్పథంతో స్పందించిన సంతోష్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ పట్టణానికి చెందిన తెడ్డు దుర్గమ్మ అనే పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని సమాచారం అందిన వెంటనే మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు పాత సంతోష్ అమృత నర్సింగ్ మ్ కు వెళ్లి పేషెంట్ కు ఓ పాజిటివ్ రక్తము అందజేయడం జరిగిందని తెలియజేశాడు. ఈ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు మధు మహేష్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, అన్నదానం చేయడం వల్ల ఒక పేదవాడికి ఒక పూట భోజనం అందించామని సంతృప్తి ఉంటుందని, అదేవిధంగా ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే అతని నిండు జీవితాన్ని నిలబెట్టిన వారం అవుతామని, రక్తదానం చేయడం వల్ల మనకు నష్టం జరుగుతుందని అపోహ వదిలేయాలని, అంతేకాకుండా రక్తదానం చేయడం వల్ల ఇట్టి రక్తం 24 గంటలలో మనకు సమకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమృత నర్సింగ్ మ్ ల్యాబ్ టెక్నీషియన్ తేలు సుధాకర్ పాల్గొన్నారు.

# నాట్య కళా మహోత్సవంలో 'సర్వజ్ఞ' విద్యార్థిని ప్రతిభ




ఖమ్మం ప్రతినిధి జనవరి 28 (ప్రజాబలం) ఖమ్మం స్థానిక వీడిఓస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎస్. బ్రింద అరుదైన ఘనత సాధించింది. ఈ నెల 24న శనివారం నాడు హైదరాబాద్‌లోని ప్రసిద్ధ భాస్కర బిర్లా ఆడిటోరియంలో కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్య కళా మ త్సవం లో బ్రింద తన అద్భుత నాట్య ప్రదర్శనతో అందరినీ మంత్రముగ్ధులను చేసింది.రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో తన సృజనాత్మకతను చాటుతూ భరతనాట్య విభాగంలో ప్రథమ బహుమతి సాధించడంతో పాటు ప్రతిష్టాత్మక నాట్య ప్రతిభ అవార్డును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో డైరెక్టర్ శ్రీమతి కె. నీలిమ గారు బ్రింద కు అవార్డును అందజేసి ఘనంగా అభినందించారు అనంతరం కె. నీలిమ గారు మాట్లాడుతూ బ్రిందా సాధించిన ఈ విజయం సర్వజ్ఞ పాఠశాలకు గర్వకారణం. చదువుతో పాటు లలిత కళల్లో కూడా ఇంతటి ప్రతిభ కనబరచడం అభినందనీయం. చిన్న వయసులోనే భరతనాట్యం వంటి క్లిష్టమైన కళలో పట్టు సాధించి, రాష్ట్రస్థాయి వేదికపై అవార్డు గెలవడం బ్రింద క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం. సర్వజ్ఞ పాఠశాల ఎప్పుడూ విద్యార్థుల మేధస్సుతో పాటు వారిలోని అంతర్లీన కళా నైపుణ్యాలను ప్రోత్సహిస్తుంది. భవిష్యత్తులో బ్రింద మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మా పాఠశాల కీర్తిని దశదిశలా చాటాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయ బృందం బ్రిందకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## భాషా ఉపాధ్యాయుల ఐక్యతే ధ్యేయం- పండిత పరిషత్

## ఘనంగా మోమిన్ పేట్ మండల క్యాలెండర్ ఆవిష్కరణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:మోమిన్ పేట్/మండల కేంద్రంలో రూప్-టీఎస్ మండల శాఖ 2026 నూతన క్యాలెండర్‌ను ఎంఈఓ మల్లేశం మరియు ఎంపీడీవో సృజన సాహిత్య ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు భీమయ్య, మండల అధ్యక్షురాలు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి నాగరాజ్ మాట్లాడుతూ దశాబ్దాల అప్ గ్రేడేషన్ కలను రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో సాకారం చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. భాషా ఉపాధ్యాయులను ఐక్యమత్య పరుస్తూ,1/2005 ఆక్ట్ రద్దు, ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు, ప్రాథమిక పాఠశాలలో భాషా పండితులను నియుక్తి చేయడం. తదితర అంశాలపై పండిత పరిషత్ ప్రత్యేక శ్రద్ధ వహించి పోరాటం చేస్తుందని తెలియజేశారు. మండలంలోని భాషా ఉపాధ్యాయులందరూ సంఘ బలోపేతానికి తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు,క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు డి.శారద, కోశాధికారి కే.రమ, సంఘ బాధ్యులు సుధాకర్, జబీన్ సుల్తానా, ఎం.లక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

## ఎస్.హెచ్.ఓలకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ లొకేషన్లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించిన, చెడు నడత కలిగిన వ్యక్తులను గుర్తించి, సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలని అధికారులకు ఆదేశించారు,మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ బుధవారం నుండి శుక్రవారం వరకు కొనసాగనున్న నేపథ్యంలో, జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు,మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పాటించవలసిన సూచనలు:నామినేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సిఆర్‌పిసి) అమలులో ఉంటుంది. కావున ప్రజలు గుంపులుగా ఉండరాదు,
నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులను మాత్రమే అనుమతించబడును,నామినేషన్ కేంద్రంలో శాంతి భద్రతలు పాటించాలి. నినాదాలు, ప్రచారం పూర్తిగా నిషేధం, నామినేషన్ కేంద్రం బయట ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయరాదు,నామినేషన్ కేంద్రం పరిసరాల్లో నినాదాలు, లౌడ్ స్పీకర్లు, బ్యాండ్లు వాడకూడదు,నామినేషన్ కేంద్రం బయట బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయరాదు,ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలి,ఎన్నికల అధికారుల, పోలీసుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి, నామినేషన్ కేంద్రం పరిసరాల్లో మద్యం సేవించడం లేదా పంపిణీ చేయడం నిషేధం,ఇతర అభ్యర్థులను బెదిరించడం, అడ్డుకోవడం వంటి అనైతిక చర్యలకు పాల్పడరాదు,ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి)ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి,
ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున సంబంధిత అధికారుల అనుమతి లేనిది ర్యాలీలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదు,నామినేషన్ ప్రక్రియకు అంతరాయం కలిగించే విధంగా సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం చేయరాదు,ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరిస్తోంది,ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు జిల్లా ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది అని అన్నారు.

# గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణే లక్ష్యం : సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్.

## ఆరోగ్య మహిళ పీహెచ్సీలు,మొబైల్ క్యాంపులతో మహిళలకు వైద్య సేవలు. జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు,తెలంగాణ ప్రభుత్వం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ - గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలోబుధవారం సంగారెడ్డి లోని ఎస్ ఎస్ గార్డెన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్తో పాటు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారుఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, వైద్య సలహాలు అందిస్తామని తెలిపారు. క్యాన్సర్‌పై ఉన్న భయాలు,అపోహలను తొలగించి మహిళల్లో ధైర్యం నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు,గ్రామీణ మహిళలు తమ ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కుటుంబం కోసం ఎక్కువగా శ్రద్ధ చూపుతారని, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు,మహిళలకు ప్రధానంగా వచ్చే క్యాన్సర్లు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ అని, వీటిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా అరికట్టే అవకాశం ఉందన్నారు,ఇందిరా మహిళా శక్తి, మహిళల కు ముందుగా అవగాహన కల్పించి వారి ద్వారా మహిళలందరికీ విస్తృత అవగాహన కల్పించడంతో క్యాన్సర్ ను అరికట్టవచ్చని అన్నారు,మహిళలు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని,



అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఎత్తు, బరువు తక్కువ పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలని అన్నారు,ఎన్ ఆర్ .ఇ జి ఎస్ కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య మహిళ పీహెచ్సీలుగా గుర్తించామని తెలిపారు,అక్కడ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసీ బస్సులతో కూడిన ఈ మొబైల్ క్యాంపుల్లో ఆధునిక వైద్య పరికరాలు, వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు,మేజర్ జీపీలలో మండల కేంద్రాలలో ఈ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు మొబైల్ క్యాంపులను వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు సంకోచం విడిచిపెట్టి రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు,జిల్లాలో ప్రతి గ్రామానికి ఈ అవగాహన కార్యక్రమం చేరేలా చర్యలు తీసుకోవాలని మహిళాసంఘాలకు సూచించారు. అవసరమైన మహిళలకు మెరుగైన వైద్య చికిత్స అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి , ఏఐజి హాస్పిటల్ అంకాలజిస్ట్ ఆంకో-ప్లాస్టిక్ సర్జన్ మరియు యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి నర్రా , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు , ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ఎన్నికల పరిశీలకులుగా కొర్ర లక్ష్మి మరియు సునయన చౌహాన్



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం జనవరి 28:మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నందున ఎన్నికల సాధారణ పరిశీలకులుగా కొర్ర లక్ష్మి ఐఎఎస్, వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలను, రేలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాటు చేయనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అంతకు ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్రలక్ష్మిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందంచి ఆహ్వానం పలికారు.

## జంగమయ్య గుట్ట జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ.




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/మండలం తంగడపల్లి గ్రామంలో వేసినటువంటి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం,శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం,జంగమయ్య గుట్ట 30వ వార్షిక మ త్సవము,జాతర ఆహ్వాన పత్రికను స్థానిక సదాశివపేట పట్టణం బసవేశ్వర మందిరంలో ఆవిష్కరించడం జరిగింది,గురు గంగాధర మహాస్వామి ఆశ్రమ పన విచ్చేసినటువంటి జంగం మహేష్ స్వామి పత్రిక ఆవిష్కరణ గావించిన తర్వాత మాట్లాడుతూ 30వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి వారి సాంఘ్యమున ఫిబ్రవరి 2 నుండి ఫిబ్రవరి 8 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు,ఉదయము చండీ హవనము సాయంత్రము డాక్టర్ మహంతయ్య స్వామి చే దేవి భాగవత పురాణము భగవద్గీత పారాయణం హనుమాన్ చాలీసా పారాయణము తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు,వీరశైవ సమాజం ఎడ్ల బజార్ అధ్యక్షులు గండిగా రాజు మాట్లాడుతూ తంగడపల్లి ఆశ్రమం 30వ వార్షిక మ త్సవానికి సంబంధించి ఆవిష్కరణ మా సమాజానికి ఆహ్వానం పలకడం మాకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో సమస్త భక్తులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నశెట్టి జయప్రకాష్,ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కోశాధికారి అమ్రాది రాజన్న,వినోద్,విజయ్ స్వామి, సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశంసా పత్రం పొందిన ఎం.పి.హెచ్.ఏ యాదమ్మకు సన్మానం.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 28 జనవరి** 20262025-26 సంవత్సరమునకు గాను ప్రతిభా వంతమైన సేవల ద్వారా చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ మల్టీపర్పస్ హెల్త్ ఫీమేల్ అసిస్టెంట్ యాదమ్మకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భముగా ప్రశంసా పత్రము, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ద్వారా బహుకరించడం జరిగినది. అందుకు గాను మణికొండ ప్రాంత నివాసి అయిన యాదమ్మను భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కలసి కట్టుగా శుభాకాంక్షలు తెలియ పరుస్తూ, ప్రజాసేవలో చేస్తూన్న కృషిని మున్ముందు ఇబ్బడి ముబ్బడిగా చేస్తూ, ఇటువంటి ప్రశంశలు ఇంకా పొందాలని కోరుకుంటూ, చిరు సత్కారం చేయడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సోషియల్ మీడియా అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ మొహమ్మద్, కార్యదర్శి సుమనళిని, ఎస్.సి విభాగపు అధ్యక్షుడు యాలల కిరణ్, నాయకులు సముద్రాల రమేశ్, తిరుపతి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.



తెలంగాణ ప్రభుత్వము

రంగారెడ్డి జిల్లా

ప్రశంసా పత్రము

శ్రీమతి Yadamma, MPHA (F), District Medical & Health Office,Ranga Reddy District గారు 2025-2026 సంవత్సరము నందు ప్రతిభావంతమైన సేవల ద్వారా చేసిన విశిష్ట కృషిని గుర్తిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలు- 2026 సందర్భమున ప్రశంసా పత్రము బహూకరించడమైనది.

తేది: 26.01.2026
స్థలం: రంగారెడ్డి జిల్లా

కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్
రంగారెడ్డి జిల్లా.

# దుమ్ము ధూళితో మణికొండ ఆరోగ్య ఉపకేంద్రం.






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 28 జనవరి 2026**పంచాయతీ సమితి కాలములో ప్రజా సంక్షేమ పథకాలు చేస్తూ పేరుగాంచిన మణికొండ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, ప్రస్తుత తరుణంలో మొత్తంగా దుమ్ము ధూళితో విరాజిల్లుతున్నను పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరి పట్టించుకొని మునిసిపల్ అధికారులు, తత్ ఫలితముగా రాత్రి కాగానే ఇక్కడ అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు గమనించడం జరిగినది, ఇట్టి ఘోర పరిస్థితికి కారణ బూతులైన, సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కార్య క్రమంలో పాల్గొన్న పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సోషియల్ మీడియా అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ మొహమ్మద్, కార్యదర్శి సుమనళిని, ఎస్.సి విభాగపు అధ్యక్షుడు యాలల కిరణ్, నాయకులు సముద్రాల రమేశ్, తిరుపతి, శేఖర్ తది తరులు.

# నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ జె.సంపత్ తో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ... 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని,బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని,30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ,2వ తేదీన అభ్యంతరాలు,ఫిర్యాదుల పరిష్కారం,3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని,ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు లోబడి నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28** : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నామినేషన్ల ప్రక్రియ చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలో క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు.నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని,100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు,ఫిర్యాదుల స్వీకరణ,2వ తేదీన అభ్యంతరాలు,ఫిర్యాదుల పరిష్కారం,3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్,12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని,ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల జన జాతర ఈరోజు నుండే మొదలు







**ప్రజాబలం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 28 :** వన దేవతలు శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా మేడారానికి భక్తుల తాకిడి విపరీతంగా పెరిగింది. దేశం నలుమూలల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.మహా జాతరలోని మహా గట్టం మొదటి ఘట్టంగా ఈ రోజు సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ గద్దెకు అమ్మవారు రానున్నారు. ఈ కీలక ఘట్టాన్ని పురస్కరించుకుని ఆలయ పూజారులు, దేవాదాయ శాఖతో పాటు వివిధ శాఖల అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు.గద్దెల వద్ద ఎత్తు బంగారం సమర్పణకు దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సులభంగా, సజావుగా దర్శనం జరిగేలా పోలీస్, వాలంటీర్లు, రెవెన్యూ తదితర శాఖలకు చెందిన అధికారులు సమన్వయంతో తమ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.ఇంతకు ముందు జాతరకు వచ్చిన సందర్భాలతో పోలిస్తే, ఈసారి దర్శనం చాలా త్వరగా పూర్తవుతుండటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.

## జనవరి 30న ఖమ్మం రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్ యూనియన్ రిజిస్టర్ నెంబర్ (B/312/DCL-KMM) ఎన్నికలు

# ఎన్నికల అధికారి గంగుల నరసయ్య




**ఖమ్మం ప్రతినిధి జనవరి 28 (ప్రజాబలం)** ఖమ్మం రైల్వే స్టేషన్ ఆటో డ్రైవర్ యూనియన్ వారు జనవరి 9న యూనియన్ జనరల్ బాడీ సమావేశం కోసం 20వ తేదీ నిర్ణయం చేసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . మీటింగ్లో డ్రైవర్స్ అందరూ ఎలక్షన్ నిర్వహించాలని అనడం జరిగింది దాని సందర్భంగా జనవరి 20నుండి 23 సాయంత్రం ఐదు గంటల వరకు డిపాజిట్ చేసే ప్రెసిడెంట్ అభ్యర్థులు చేయాలని , జనవరి 25 సాయంత్రం ఐదు గంటల వరకు వి(త్డా చేసుకునే అభ్యర్థులు చేసుకోవచ్చని మిగిలిన వారు ఎన్నికల్లో పోటీ ఉంటారని 30వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించి పోటీలో గెలిచిన అభ్యర్థిని విజయం ప్రకటిస్తామని ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న గంగుల నరసయ్య అన్నారు . జనవరి 23న మొదటగా మాలోతు లక్ష్మణ్ డిపాజిట్ చేయడం జరిగింది . రెండో వ్యక్తిగా తూర్గంటి రాము (వెంకటరామయ్య) , మూడో వ్యక్తిగా షేక్ ఇమామ్ షాష డిపాజిట్ చేయడం జరిగింది . దీనిలో భాగంగా మూడో వ్యక్తి షేక్ ఇమామ్ షాష వి(త్డా చేసుకోవడం జరిగింది . మిగిలిన ఇద్దరూ పోటీలో ఉండడం జరిగింది . ఈ విషయాన్ని సంబంధించిన అధికారులకి తెలియజేసి ఎన్నికల కు సహకరించాలని కోరడం జరిగింది అని అన్నారు

# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలిజిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.బుధవారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ,సి.ఐ.బన్సీలాల్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని,30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు,ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం,3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని,ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో జాతీయ ఓటర్ల దినోత్సవం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/మేరా యువ భారత్ సంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అక్షర స్కూల్ గ్రౌండ్స్ లో మై భారత్ మై ఓటు 18+ ఆకారంలో విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు,ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ నిబంధనలు పార్లమెంటు శాసనాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తారని అందుకుగాను స్వచ్ఛంద ప్రతిపత్తి గల ఎన్నికల సంఘం పనిచేస్తుందని ఇది 1950 జనవరి 25 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. 2011 నుంచి ప్రతి సంవత్సరము జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ప్రతి సంవత్సరము 18 సంవత్సరములు దాటినటువంటి కొత్తగా ఓటు హక్కు పొందే వారికి ఓటరు జాబితాలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని వారికి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేస్తూ ప్రతి ఒక్కరిని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు,ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వారికి నచ్చిన వ్యక్తులను ఎన్నుకొని చట్టసభలకు పంపుతారని ఆలా ఎన్నుకొనబడినటువంటి నాయకులే ప్రభుత్వాన్ని నడుపుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అన్నారు,మరి ఇంతటి ప్రాముఖ్యం ఉన్నటువంటి ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడం ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుంచి నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరము అర్హత కలిగినటువంటి 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేస్తూ వారికి ఓటరు ఐడి కార్డులను అందజేస్తున్నామని, ప్రతి గ్రామం నుండి కూడా బ్లాక్ స్థాయి అధికారులు వారిని గుర్తించి వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరు కూడా ఎన్నికలు జరిగినప్పుడు తప్పకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మరియు ఓటు శాతాన్ని పూర్తిస్థాయిలో పెరిగే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి మేరా యువ భారత్ సంగారెడ్డి జిల్లా కార్యక్రమ అధికారి జి కిరణ్ కుమార్,ప్రిన్సిపాల్ రాజయ్య బి. ఎల్. లక్ష్మి, సాయి రామ్,ఇతర అధికారులు విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు పాల్గొన్నారు.

# పల్లా రామకోటయ్య మృతదేహానికి ఘన నివాళులు అర్పించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**బోనకల్ ప్రతినిధి జనవరి 28 (ప్రజాబలం)** బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూజెఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు పల్లా కొండల రావు తండ్రి మృతిచెందగా వారి పార్థివ దేహన్ని బోనకల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు డేగల వేలాద్రి,సీనియర్ జర్నలిస్ట్ తేనే వేంకటేశ్వర్లు,ప్రెస్ క్లబ్ సభ్యులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మందా సత్యానందం,ట్రెజరర్ షేక్ బాజీ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే,సభ్యులు మాగి ముకేష్,నాగటి రాజశేఖర్,కోణతలపల్లి నాగేశ్వర రావు తదితరులున్నారు

# ఎన్నికల ప్రక్రియలో అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన అనుభవంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని,రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని,30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్న వారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారిని అనుమతించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు,ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ,2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే),13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు చేరికలుఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28 :** మంచిర్యాల నియోజకవర్గంలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని మోదెలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్,మాజీ మండల ఉపాధ్యక్షులు,లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, లక్షెట్టిపేట మాజీ జెట్ పి టి సీ మాజీ సర్పంచ్,మాజీ ఎమ్ పి టి సీ మాజీ కౌన్సిలర్ చాతరాజు రాజన్న మోదెల 6వ వార్డు బీఆర్ఎస్ అధ్యక్షులు గోళ్ళ మనోహర్, మోదెల 6వ వార్డు బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి సత్యనారాయణ,మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంచిర్యాల శాసనస భ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.

# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

## పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు కట్టా శేఖం

## ¯జిల్లా ఉపాధ్యక్షుడు గుడిపూడి శ్రీనివాసరావు

## జిల్లా విద్యాధికారికి వినతి పత్రం అందజేత..




**ఖమ్మం ప్రతినిధి జనవరి 28 ప్రజాబలం** ఖమ్మం జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు కట్టా శేఖర్ కోరారు బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ ని కలిసి పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ అందించి ఉపాధ్యాయుల సమస్యలను నివేదించారు. వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సమస్యల పరిష్కారం పట్ల జిల్లా విద్యాధికారి సానుకూలంగా స్పందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు, ఖమ్మం నగర అధ్యక్షులు పుసులూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శాంత రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు బి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# మంచిర్యాల నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

**తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్,సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు**



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28 :** మంచిర్యాల నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలితెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్,సాంస్క ృతిక పురావస్తు శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు.బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్,సాంస్క ృతిక పురావస్తు శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గకి శాలువలతో సత్కరించి స్వాగతం పలికిన మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ మరియు కార్పొరేషన్ ఎలక్షన్ల గురించి చర్చించిన మంత్రి జూపల్లి కృష్ణారావు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ... మంచిర్యాల కార్పొరేషన్ లోని 60 డివిజన్ స్థానాల్లో



మరియు లక్షెట్టిపేట మున్సిపాలిటీలోని 15 కౌన్సిలర్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్,రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి, నాయకులు,మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఘనంగా ఐదవ వార్షికోత్సవం





**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి జనవరి 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోని పోచారం గ్రామంలో, శ్రీ రేణుకాంబ విగ్రహ ప్రతిష్ట మ త్సవం చేసి, ఈరోజుకి ఐదు సంవత్సరాలు అయినందున, గౌడ సంఘం నాయకులు మరియు గ్రామ ప్రజలు, అందరూ కలిసి ప్రతి సంవత్సరం లాగా, వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు,, ప్రతి ఇంటి నుంచి తెలంగాణ సాంప్రదాయ పద్ధతిగా ఆడపడుచులు, నెత్తిన బోనాలు పెట్టుకొని, డప్పు సప్పులతో, జోగుల నృత్యాలతో, ఎల్లమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మరియు గౌడ సంఘం నాయకులు, యువజన సంఘాల నాయకులు, భారీ ఎత్తున ప్రజలు పాల్గొని, ఈ వార్షికోత్సవాన్ని నిర్వహించారు.

# సదాశివపేటలో మొదటి రోజు 14 నిమేషన్లు..




**.సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సదాశివపేట/సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి జిల్లా సదాశివపేట మున్సిపాలిటీలో మొదటి రోజు 14 నిమేషన్ల స్వీకరణ జరిగింది,1వ వార్డు న్యామల అర్జున్ ఫణిక్రిష్ణ,6వ వార్డు నాగుల మణెమ్మ,7వ వార్డు పాత దొడ్డి అనిత, 10వ వార్డు కంది నర్సింలు గౌడ్,10వ వార్డు సాతాని శ్రీశైలం,11వ వార్డు ఓదెల రాజేశ్వరి,14 వ వార్డు రైపాడు స్వరూప,16వ వార్డు దొడ్ల విజయ లక్ష్మి,20వ వార్డు మునిపల్లి అంజమ్మ,22వ వార్డు గారెల గౌరీ దేవి,22వ వార్డు వడ్ల మహేశ్వరి,23వ వార్డు లక్ష్మీ ప్రియ,24వ వార్డు మునిపల్లి కిరణ్,26వ వార్డు ముద్ద శశికళ, మొత్తం 14 నిమేషన్ల స్వీకరణ జరిగినట్లు మున్సిపల్ కార్యాలయం తెలిపింది.

# గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు

**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 28 :** బొగ్గు గనులు మూసి వేయబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు గనులు సంబంధిత జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,అన్ని బొగ్గు కంపెనీల జనరల్ మేనేజర్లతో మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీలపై తీసుకోవలసిన చర్యల గురించి సమీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ...గనులు మూసివేసిన తర్వాత సంబంధిత ప్రాంతాలను స్థిరీకరించి సామాజిక అభివృద్ధి చర్యలు చేపట్టాలని తెలిపారు. మైన్స్ క్లోజింగ్ యాక్టివిటీ లలో భాగంగా పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం, క్రీడా ప్రాంగణాలు నిర్మించడం, పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేయడం వంటి చర్యలు తీసుకోవాలని,గనుల మూసివేతకు ముందు,తరువాతకు ఆయా ప్రాంతాలకు సంబంధించిన ఫోటోలు,వీడియోలు, ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయాలని, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మైనింగ్ చేయడం ద్వారా సంబంధిత ప్రాంతాలలో ప్రకృతి దెబ్బతింటుంది అనే భావనను ప్రజలలో తొలగించాలని, మైనింగ్ ప్రభావిత ప్రాంతాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...జిల్లాలో మూసి వేయబడిన గనుల ప్రాంతంలో హాస్పటల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇండస్ట్రియల్ పార్క్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మూసివేయబడిన గనుల పరిసర ప్రాంతాల్లో సామాజిక అభివృద్ధి కొరకు 115 కోట్ల రూపాయలు జిల్లాకు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు గనులు మూసి వేయబడిన ప్రాంతాలలో వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, గనులు భూగర్భ శాఖ ఎ.డి.జగన్ మోహన్,సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా ఇన్చార్జి జి.ఎం.సిహెచ్.వెంకటేశ్వర్లు,ఎస్టేట్స్ మేనేజర్లు వరలక్ష్మి, సింగరేణి పర్యావరణ విభాగం అడిషనల్ మేనేజర్ హనుమాన్ గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com